

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 149 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 04 - 06 - 2023 ) | పేజీలు : 12




# జనంలోకి " వారాహి "

* అన్నవరం సత్యదేవుడి దర్శనం అనంతరం యాత్రకు శ్రీకారం
* కత్తిపూడి కూడలిలో వారాహి నుంచి తొలి బహిరంగ సభ
* ప్రతి నియోజక వర్గంలో బహిరంగ సభ
* రాజకీయాల్లో పెనుమార్పునకు నాంది
* ప్రతి రోజూ ప్రజలతో పవన్ కళ్యాణ్ మమేకమై, ప్రత్యక్షంగా వారి కష్టాలు తెలుసుకునేలా యాత్ర ప్రణాళిక
* మంగళగిరి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**న్యూస్ ( జనస్వరం )** : రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం... ఓ నూతన అధ్యాయం నిర్మాణం కోసం... ప్రజా సమస్యలపై బలమైన పోరాటం చేసేందుకు వారాహి యాత్రను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు జూన్ 14వ తేదీ నుంచి ప్రారంభించబోతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మనోహర్ గారు మాట్లాడుతూ ''సకల శుభాలనిచ్చే అన్నవరం సత్యదేవుడి దర్శనం చేసుకుని, ఆ దేవుని ఆశీస్సులు తీసుకొని వారాహి యాత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం. అన్నవరం నుంచి భీమవరం వరకు యాత్ర ఉంటుంది. ( మిగతా 3 లో )

మహమ్మద్ బీన్ తుగ్లక్ మళ్లీ పుట్టాడా అనిపిస్తుంది 5

తాగునీటి సమస్య తీర్చమంటే జనసేన నేతలపై దాడులు 7


సత్తెనపల్లిలో అంబటి మార్క్ అవినీతి బట్టబయలు 9

జనసేన పోరాటంతో బహుదనది పైన వంతెన 11

## ఒడిశా రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

**న్యూస్ ( జనస్వరం ) :** శుక్రవారం రాత్రి ఒడిశా రాష్ట్రం బాలేశ్వర్ సమీపంలో చోటు చేసుకున్న ఘోర రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 278 మంది ప్రయాణీకులు ఈ దుర్ఘటనలో మృత్యువాతపడటం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్ ప్రెస్, బెంగళూరు – హౌరా సూపర్ ఫాస్ట్ రైళ్లలో తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత ప్రయాణీకులు, వారి కుటుంబాలకు సహాయం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఈ దుర్ఘటన నేపథ్యంలో రైలు ప్రమాద ఘటనల నివారణకు సంబంధించిన భద్రత చర్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ దృష్టి పెట్టాలని జనసేనాని కోరారు.






జగన్ ముఖ్యమంత్రి అయ్యి నేటికి నాలుగేళ్లు!

# అంతా ఆర్భాటమే....అరకొరే అన్నీ!

*** రైతు భరోసా కేంద్రాల్లో సమస్యలు ఫుల్ - సేవలు అంతంతమాత్రం**

*** నత్తనడకన సాగుతోన్న భవనాల నిర్మాణం**

*** వేధిస్తున్నసిబ్బంది కొరత**

మాది రైతు ప్రభుత్వం, వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తాం... అంటూ ఏపీ సీఎం జగన్ రెడ్డి ఘనంగా ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్బీకే సేవలు ప్రారంభించి రెండున్నరేళ్లు దాటిపోతున్నా..సగానికిపైగా కేంద్రాల నిర్మాణమే పూర్తి కాలేదు. నేటికీ వేలాది ఆర్బీకేలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. రెండున్నరేళ్లుగా అద్దె భవనాలకు కిరాయి కూడా చెల్లించకపోవడంతో కొందరు యజమానులు తాళాలు వేయడం ఆర్బీకేల దుస్థితికి అద్దం పడుతోంది. ఒక్కో ఆర్బీకేలో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉండగా, కొన్ని కేంద్రాల్లో ఒక్కరు కూడా ఉండటం లేదు. రెండు మూడు కేంద్రాలకు ఒకే వ్యవసాయ సహాయకుడు పనిచేయాల్సి రావడం ఆర్బీకేల దురవస్థను తెలియజేస్తోంది. రాష్ట్రంలో సీఎం జగన్ రెడ్డి ఆర్బాటంగా ప్రారంభించిన ఆర్బీకేల పనితీరు తీసికట్టుగా తయారైంది.

*** అడుగు ముందుకు పడటం లేదు**

రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రెండున్నరేళ్లు అవుతున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. సొంత భవనాల నిర్మాణం నత్తనడకను తలపిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 10778 ఆర్బీకేలు నిర్మించాలని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. 8327 భవనాల నిర్మాణం ప్రారంభించగా, అందులో కేవలం 1600 భవనాలు మాత్రమే పూర్తి చేశారు. ప్రైవేటు భవనాల్లో నడుస్తోన్న కేంద్రాలకు ఇప్పటి వరకు అద్దె కూడా చెల్లించకపోవడంతో కొందరు యజమానులు అద్దెకిచ్చిన భవనాలకు తాళాలు వేసుకుంటున్నారు. ఇప్పటికే రూ.30 కోట్ల అద్దె బకాయిలు పేరుకుపోయాయి. ఆర్బీకేల ద్వారా అద్భుతమైన సేవలు అందిస్తున్నామని ఘనంగా చెప్పుకుంటోన్న జగన్ రెడ్డి సర్కార్ పట్టుమని రూ.30 కోట్ల అద్దె కూడా చెల్లించేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆర్బీకేలకే కాదు ఎరువులు స్టాక్ పెట్టేందుకు అద్దెకు తీసుకున్న గిడ్డంగులకు కూడా ప్రభుత్వం అద్దెలు చెల్లించలేదు. దీంతో గిడ్డంగుల యజమానులు అద్దెకు సరిపడా ఎరువులు తీసుకెళ్లిపోతున్నారని వ్యవసాయ సహాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన ప్రణాళిక లేకుండా నిర్మాణాలు ప్రారంభించిన వేలాది భవనాలు మొండి గోడలకే పరిమితం అయ్యాయి.

*** సిబ్బంది లేకుండా సేవలు ఎలా సాధ్యం?**

రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి 6854 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పశుసంవర్ధక శాఖలో 4656, ఉద్యానశాఖలో 1664, వ్యవసాయ శాఖలో 447, మత్స్య శాఖలో 64, పట్టుశాఖలో 23 ఖాళీలు ఉన్నాయి. తగినంత సిబ్బంది లేకపోవడంతో ఈ కేవైసీ, ఈ క్రాప్ సేవలు కూడా సక్రమంగా అందించలేకపోతున్నారు. ఆర్బీకేల ద్వారా 22 రకాల సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా అందులో మూడింట ఒకవంతు




సేవలు కూడా అందడం లేదు. ఒక్కో వ్యవసాయ సహాయకుడు రెండు, మూడు కేంద్రాల్లో పనిచేయాల్సి వస్తోంది. పశుసంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు భర్తీ చేయకపోవడంతో చాలా గ్రామాల్లో గోపాలమిత్రల సేవలను ఉపయోగించుకుంటున్నారు. అయినా పూర్తిస్థాయి సేవలు అందడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక రెండు మూడు మండలాలకు ఒకరు కూడా ఉద్యానశాఖ సహాయకులు అందుబాటులో ఉండటం లేదు. సిబ్బంది లేకపోవడంతో ఉద్యాన రైతులకు నామమాత్రపు సేవలు మాత్రమే లభిస్తున్నాయి.

*** విత్తనాలు, పురుగు మందులకూ దిక్కులేదు**

రైతులకు అవసరమైన విత్తనాల నుంచి ఎరువులు, సాగులో సలహాలు అందించడంతోపాటు, పంటల బీమా, పంట చేతికి వచ్చిన తరువాత మద్దతు ధరకు కొనుగోలు చేయడంలాంటి సేవలు అందించే సదుద్దేశంతో ఏర్పాటైన ఆర్బీకేలు వెలవెలపోతున్నాయి. మార్కెట్లో రైతులు కోరుకునే డిమాండ్ ఉన్న విత్తనాలు ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచడం లేదు. మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీలు ఆర్బీకేలకు విత్తనాలు సరఫరా చేసేందుకు ముందుకు రావడం లేదు. కొన్ని కంపెనీలు ఆర్బీకేలకు విత్తనాలు సరఫరా చేసినా, అవి కొద్ది మంది రైతులకు మాత్రమే అందుతున్నాయి. అది కూడా రైతులు ఆన్ లైన్లో డబ్బు చెల్లించిన నెల తరవాత మాత్రమే విత్తనాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ లోగా అదును దాటిపోతోందని రైతులు చెబుతున్నారు. ఇక ఎరువుల విక్రయాల్లో ఆర్బీకేలు చేతులెత్తేశాయని చెప్పవచ్చు. గత ఖరీఫ్, రబీల్లో రాష్ట్రం మొత్తం మీద కేవలం 3.77 లక్షల టన్నులు మాత్రమే ఆర్బీకేల ద్వారా ఎరువులు విక్రయించారు. రైతు సహకార సంఘాలకు సరఫరా కావాల్సిన ఎరువులను ఆర్బీకేలకు తరలించడంతో సహకార సంఘాల గిడ్డంగుల్లో కూడా ఎరువులు దొరకని దుస్థితి నెలకొంది. తూర్పుగోదావరిలో మార్కెట్ ధర కంటే ఆర్బీకేల్లోనే ఎరువుల ధరలు అధికంగా ఉన్నాయని రైతులు చెబుతున్నారు. దీంతో ఆర్బీకేల్లో ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. ఇక ఆర్బీకేలకు పురుగుమందులు సరఫరా చేసేందుకు ప్రైవేటు కంపెనీలు కూడా ముందుకు రావడం లేదు. ఆర్బీకేలకు పురుగుమందులు సరఫరా చేస్తే 2 సంవత్సరాలకు కూడా బిల్లులు రావడం లేదని సరఫరాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎడిటోరియల్

ఆర్బీకేల్లో పురుగుమందులు లభించకపోవడంతో గత సీజన్లో మిర్చిలో నల్లతామర నివారణకు ఉపయోగించే మందులను వ్యాపారులు రెట్టింపు ధరలకు బ్లాకులో విక్రయించారు. అయినా అలాంటి వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.


*** యంత్రసేవ నామమాత్రం**

విత్తనాలు, ఎరువుల తరవాత రైతులకు అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచేందుకు వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆర్బీకేల్లో రైతులకు అవసరమైన అన్ని రకాల అద్దె యంత్రాలను అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. రాష్ట్రంలోని 6500 ఆర్బీకేల్లో అద్దె యంత్రాలు అందుబాటులో ఉంచామని సీఎం జగన్ రెడ్డి ఇటీవల కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగిన సభలో ఘనంగా ప్రకటించారు. అయితే నేటికీ ఆర్బీకేల్లో 90 శాతం మంది రైతులకు అద్దె యంత్ర సేవలు అందడం లేదు. చాలా చోట్ల యంత్రాలను వైసీపీ నాయకులు ఏర్పాటు చేసుకున్న సంఘాలకు అప్పగించారు. దీంతో కొద్ది మంది రైతులకు మాత్రమే యంత్ర సేవలు పరిమితం అయ్యాయి. ఇక 9277 కేంద్రాల్లో బ్యాంకు మిత్ర, బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. కాని 2 శాతం కేంద్రాల్లో కూడా ఇలాంటి సేవలు అందుబాటులో లేవు. వాతావరణ సమాచారం తెలుసుకోవడంతోపాటు, ఎరువులు విత్తనాలు బుక్ చేసుకునేందుకు కొన్ని కేంద్రాలకు కియోస్క్ లు సరఫరా చేశారు. వాటికి నెట్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో అవి మూలన పడ్డాయి. కొందరు వ్యవసాయ సహాయకులు మొబైల్ హాట్ స్పాట్ ద్వారా కాసేపు వాటిని ఆన్ చేసి తరవాత మూసివేస్తున్నారు.

*** ప్రచారం తప్ప చిత్తశుద్ధిలేని ప్రభుత్వం**

రైతు భరోసా కేంద్రాల సేవలు ప్రారంభించి రెండున్నరేళ్లుదాటిపోతున్నా.. నేటికీ భవనాల నిర్మాణం పూర్తి చేయలేకపోవడం ప్రభుత్వ వైఫల్యంగా చెప్పవచ్చు. ఇక ఇప్పటికే పూర్తయిన భవనాల్లో, అద్దె భవనాల్లో కొనసాగుతోన్న ఆర్బీకేల్లో కూడా సరైన సిబ్బంది లేకపోవడం ప్రధాన లోపంగా ఉంది. భవనాలు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు సరైన సిబ్బంది ఉంటేనే రైతులకు 22 రకాల సేవలు అందే అవకాశం ఉంటుంది. అలా కాకుండా రెండు మూడు ఆర్బీకేలకు ఒక వ్యవసాయ సహాయకుడిని నియమించి వేలాది రైతులకు సేవలు అందించమంటే ఎలా సాధ్యం అవుతుంది. చాలా ఆర్బీకేల్లో కనీసం స్టేషనరీ కూడా అందుబాటులో లేకపోవడం శోచనీయం. సిబ్బందికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచకపోవడంతో కనీస సేవలు అందించలేకపోతున్నారు. ఆర్బీకేలు కేవలం ఈ క్రాప్, ఈ కేవైసీ చేయడానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా 22 రకాల సేవలు అందాలంటే త్వరితగతిన భవనాల నిర్మాణం పూర్తి చేసి, తగిన సిబ్బందిని నియమించాలి. వారికి అవసరం అయిన స్టేషనరీతోపాటు, కంప్యూటర్లు, నెట్ సదుపాయం కల్పించినప్పుడే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుకు భరోసా దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

– జనసేన అస్త్ర ఆప్






( మొదటి పేజీ తరువాయి )

కేవలం ఎన్నికల కోసం మాత్రమే యాత్ర కాదు. ప్రజల బాధలను దగ్గరగా తెలుసుకునేందుకు, వారితో మమేకం అయ్యేందుకు ఇదో చరిత్రలో నిలిచిపోయే యాత్ర కాబోతోంది. ప్రతి నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రెండు రోజులపాటు ఉండేలా ప్రణాళిక తయారు చేసుకున్నాం. 11 నియోజకవర్గాల్లో మొదటిగా యాత్ర జరగబోతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్తిపాడు నియోజకవర్గంతో మొదలుపెట్టి, పిఠాపురం, కాకినాడ, కాకినాడ రూరల్, ముమ్మిడివరం, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు తర్వాత నరసాపురం, పాలకొల్లు, భీమవరం నియోజకవర్గాల్లో యాత్ర ఉంటుంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో యాత్ర రూట్ మ్యాప్ ను స్థానిక పార్టీ నేతలు చర్చించి ఖరారు చేస్తారు. ప్రతి నియోజక వర్గంలో వారాహి నుంచి ప్రజలని ఉద్దేశించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగిస్తారు.

* **వినతులు స్వీకరిస్తూ... క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ...**

ప్రజల సమస్యలు వింటూ, వాటిని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, సమస్యలతో సతమతమవుతున్న బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ యాత్ర సాగేలా ప్రణాళిక ఉంటుంది. ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు ప్రజా వినతులు స్వీకరించి, స్థానికులు, రైతులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేకంగా మాట్లాడుతారు. అనంతరం పార్టీ నాయకులు, వీర మహిళలతో పార్టీ బలోపేతం మీద శ్రీ పవన్ కళ్యాణ్ గారి దిశానిర్దేశం ఉంటుంది. ఆయా నియోజవర్గాల్లోని కార్మిక, రైతు వర్గాలు, చేనేత, కల్లు గీత కార్మికులు, మత్స్యకారులు, డ్వాక్రా మహిళలు, స్థానికంగా ఉండే అన్ని వర్గాలవారితోనూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ ముందుకు వెళతారు. స్థానికంగా ఉండే సమస్యలను తెలుసుకొని, పరిశీలించి వాటిపై మాట్లాడుతారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేలా, పాలకుల కళ్లు తెరిపించేలా, సమస్యకు పరిష్కారం చూపేలా గళమెత్తుతారు. కచ్చితంగా వచ్చే జనసేన ప్రభుత్వంలో సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో కూడా ప్రజలకు భరోసానిస్తారు. ప్రతి నియోజకవర్గాన్ని సమస్య రహితంగా తీర్చిదిద్దేలా యాత్రలో ప్రత్యేక కార్యచరణను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటిస్తారు. రాష్ట్ర రాజకీయాల్లో వారాహి యాత్ర చారిత్రాత్మక యాత్రగా నిలిచిపోనుంది.



* **ప్రతి నియోజక వర్గంలో జన వాణి**

పొత్తులలో భాగంగా ఖరారు అయిన యాత్ర కాదిది... అన్నీ నియోజకవర్గాల్లోనూ వారాహి యాత్ర ఉండాలనేది శ్రీ పవన్ కళ్యాణ్ గారి అభిమతం. ఈ యాత్ర ఎన్నికల కోసమో, పొత్తులో ఖరారైన నియోజక వర్గాల్లోనో సాగే యాత్ర కాదు. అన్ని నియోజక వర్గాల్లో సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, ప్రజలను కలుసుకునేందుకు చేస్తున్న యాత్ర. ప్రతి నియోజక వర్గంలో జన వాణి కార్యక్రమం ఉంటుంది. ప్రతి రోజూ ప్రజల నుంచి అర్జీలను స్వయంగా పవన్ కళ్యాణ్ గారు స్వీకరించి, వాటిని పరిశీలించి, పోరాట ప్రణాళికను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పవన్ కళ్యాణ్ గారు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తారు. పోలీసులకు జనసేన పార్టీ ఎల్లపుడూ సహకరిస్తుంది. వారంటే పవన్ కళ్యాణ్ గారికి గౌరవం. వారు కూడా మాకు యాత్రలో సహకరిస్తారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం'' అన్నారు. అంతకు ముందు యాత్ర ప్రణాళికపై ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, కనకరాజు సూరి, చేగొండి సూర్యప్రకాష్, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులవారి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ వార్.. కలెక్టర్ కి ఫిర్యాదు చేశారంటూ చినబాబు అరెస్టు

న్యూస్ ( జనస్వరం ) : ప్రజల మధ్య విద్వేషాలు రేకెత్తించే విధంగా.. శాంతిభద్రతలకు భంగం వాటిల్లే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని కించపరుస్తూ వైసీపీ నేతలు భీమవరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలంటూ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్, డీఎస్పీల కు పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) వినతిపత్రం అందచేశారు. తక్షణం అధికారులు స్పందించకుంటే తదుపరి కార్యచరణకు దిగుతామని హెచ్చరించారు. ఈ నేపధ్యంలో ఇంటి వద్ద ఉన్న చినబాబును పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా అధ్యక్షుడి అక్రమ అరెస్టుపై భీమవరం జనసేన శ్రేణులు భగ్గుమన్నాయి. జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు అక్రమ అరెస్టుకి నిరసనగా ధర్నాకు దిగాయి.



## నావిక్ రెండో తరం ఉపగ్రహాలతో సరికొత్త సమాచార విప్లవం

భారతదేశ అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో మొదటి ఎన్వీఎస్–1 ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ -12 వాహన నౌక ద్వారా సోమవారం విజయవంతంగా ప్రయోగించి, కక్షలోకి ప్రవేశపెట్టడం భారతీయులుగా గర్వించదగిన విషయమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎదిగిన భారతదేశపు అంతరిక్ష పరిశోధన కేంద్రం ప్రగతిని చూసి గర్వపడే క్షణాలివి. పూర్తి దేశీయ పరిజ్ఞానంతో అహ్మదాబాద్ లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ లో అధునాతన సాంకేతికతతో రూపొందించిన నావిక్ రెండో తరం ఉపగ్రహాలు భారతదేశ అంతరిక్ష పరిశోధన కీర్తి పతాకలో మరో కలికితురాయి. ఎల్ 1 సిగ్నల్స్ ను పంపే రెండో తరం నావిక్ ఉపగ్రహాలు నావిగేషన్ వ్యవస్థలో కచ్చితమైన సమాచారాన్ని పంపేందుకు ఉపయోగపడతాయి. ఇవి భవిష్యత్తు సమాచార విప్లవంలో కొత్త పుంతలు తొక్కిస్తాయనడంలో సందేహం లేదు. ప్రయోగంలో పాలు పంచుకున్న ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. ఇస్రో పురోభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్న వారందరికీ నా తరపున, జనసేన పార్టీ తరపున హార్దిక శుభాకాంక్షలు అని జనసేనాని పేర్కొన్నారు.



## నారీస్వరం

వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి 4 ఏళ్ళు గడిచినా ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో కూడా చెప్పలేని అసమర్ధత. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేని అసమర్థ మంత్రి సంబంధిత శాఖను గాలికి వదిలేసి, అవాకులు చెవాకులు పెలేందుకు మాత్రం ముందు వరుసలో ఉంటారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పిన వైనం. సినిమా టికెట్లు సామాన్యులకు అందుబాటులో ఉండడం కోసమే రేట్లు తగ్గిస్తున్నామని చెప్పి తిరుమలలో గదులను సామాన్యులకు అందనంత దూరం చేసిన పొంతనలేనితనం. ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున నిరుద్యోగులకు వరంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తని మడమ తిప్పేతనం. మద్యపానం నిషేధించడమే లక్ష్యంగా మద్యం రేట్లు పెంచుతున్నామని చెప్పి ఇప్పుడు ఆ మద్యమే ముఖ్య ఆదాయ వనరుగా మారింది అనేది జగమెరిగిన సత్యం. అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి, కౌలు రైతులను, వారి ఆత్మహత్యలను పట్టించుకోని మోసపూరిత ప్రభుత్వం.

రాయి, రప్పా, మన్ను, మిన్ను కాదేదీ దోపిడీకి అనర్హం. అభివృద్ధికి పాలసీలు చేయరు దోచుకునే దారుల కోసం పాలసీలు రూపొందించడం. మౌలిక సదుపాయాల కల్పన లేదు దారి తెన్ను లేదు అన్నట్లు రోడ్లన్నీ గుంతల మయం. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్న చెత్త ప్రభుత్వం. విద్యుత్తు సంస్థల కు చెల్లించాల్సిన బకాయిలు టాప్ అప్ చార్జీల పేరిట, వసూలు చేస్తూ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిన సామాన్యులకు భారం పెంచడం. నూతన విద్యా విధానం అంటూ పేదలకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు లేకుండా మూసి వేసి, విద్యార్థులను ఇబ్బంది పెట్టడం తప్ప చేసిన మంచి ఏముంది? ఫీజు రీ ఎంబర్స్మెంట్ లేదు, విదేశీ విద్యా స్కీముకి పేరు మార్చి ప్రచార ఆర్భాటమే కానీ నిధులు మంజూరు ఉండదు.

ప్రకృతి వనరులను సర్వ నాశనం కొండలు పిండి చేస్తూ, అడవులను నరికేస్తూ, మడ అడవులు ధ్వంసం కోర్టు చేత తిట్లు తినటం, రిషి కొండను తొలిచి విధ్వంసం కప్పి పుచ్చుకునేందుకు గ్రీన్ పరిచేంత అవివేకం పరిశ్రమలలో కాలుష్య నివారణలు చర్యలు లేవు, ప్రమాద నివారణ, పరిశ్రమల కు స్థితిగతులకు సమీక్షించుకునే ఆడిట్ లేదు. గ్రామ పంచాయతీల నిధులు, ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించి నవరత్నాల పేరిట మోసం చేయటం. స్కూల్స్, ప్రభుత్వ భవనాలకు, జాతీయ జెండా, జాతిపిత విగ్రహాలకు పార్టీ రంగులు వేసి న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే మార్చటం ప్రజాధనం దుర్వినియోగం తప్ప ఒరిగింది ఏమి లేదు. దిక్కు, దశ లేని దిశ చట్టం, కేంద్రం రెండుసార్లు తిప్పి పంపినా, ఆమోదం లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం దాన్నే చట్టంగా ప్రచారం.

మహిళపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసుల్లో ఏపీ మొదటి 10 స్థానాల్లో ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉన్న ప్రభుత్వం. "గన్ కంటే ముందు జగన్ వస్తాడని" ప్రగల్భాలు అత్యాచారాలపై ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకం ప్రస్తావించే మహిళ మంత్రులు. రక్షణకలిపించని అధికారం, భాదితులకు న్యాయం చేయని చట్టం చేసి ప్రచారం తప్ప పైసా ఉపయోగం లేదు. సొంత ఇంటి కల కన్న ప్రజలకు కడకండ్లు ఈ జగనన్న ఇళ్లు. స్థలం సేకరించటం, స్థలం కేటాయించటం, నిర్మాణానికి నిబంధనలు, నిర్మించాలని ఒత్తిడులు లోప భూయిష్ట విధానాలు వెరసి జనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మారిపోయింది. ఇక అప్పులు చేయటంలో కనిపించే అభివృది గ్రాఫ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం లో కనిపించదు. ఏడాదిలో చేయాల్సిన అప్పును ఆరు నెలల్లో చేసేసి. వచ్చే ఆరు నెలలు అదనపు అప్పుల కోసం కేంద్రాన్ని అడగటమో, ఆస్తులు అమ్మటమో తాకట్టు పెట్టటమో చేయాలి.

ఇదేమిటి అని ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారు తప్ప సరైన సమాధానం చెప్పలేని సమర్ధ ప్రభుత్వం, ప్రభుత్వం లో పదవులు అనుభవిస్తున్న మంత్రులు. చేసిన అభివృద్ధి ఉంటే చెప్పగలరు చేయని, అడ్రెస్ లేని పనిని చెప్పలేక ఈ పాట్లు, అధిష్టానం మెప్పుకోసం చేసే సర్కస్ ఫీట్లు. ఈ లాంటి దుస్థితిలోకి వెళ్లిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి.

**- టీం నారీస్వరం**

## జనసేనానిని కించపరిచేలా ఉన్న వైసీపీ ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్

**నెల్లూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కించపరుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాలు, కూడళ్ళలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతూ నేడు జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నెల్లూరు మునిసిపల్ కార్యాలయంకి చేరుకొని మునిసిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దురహంకారంతో తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కించపరుస్తూ పలు ప్రాంతాలు, కూడళ్ళలో "పేదలకు, పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం" అంటూ సీఎం జగన్ మోహన్ రెడ్డి గారిని ఒక జంబో రాక్షసుని అవతారంలో ఉండే విధంగా పెట్టి పవన్ కళ్యాణ్ గారిని ఆ రాక్షసుడు తినేస్తాడు అనే అర్థం వచ్చే విధంగా ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. పవన్ కళ్యాణ్ గారిని ఆ రాక్షసుడే కాదు కదా, ఏ రాక్షసుడు కూడా ఏమీ చేయలేడని తెలియజేస్తున్నామన్నారు. పైపెచ్చు ఇలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే తుగ్లక్ పనులు సమాజంలోని పలు వర్గాల మధ్య శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అంశంగా మారే అవకాశం ఉందని అన్నారు. మునిసిపల్ అధికారులు అధికార పార్టీ వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణం తొలగించక పోతే అది ప్రభుత్వ వైఫల్యం గానో, లేదా ఇటువంటి తరహా ఫ్లెక్సీలకు ప్రభుత్వం అనుమతి ఇస్తోందని భావిస్తూ, నెల్లూరు నగరంలో




సీఎం జగన్ గారి రాక్షస రూప ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన అదే ప్రాంతాల్లో, అదే కూడళ్ళలో తమ జనసైనికులు కూడా తమ ఆలోచనాధోరణి పరంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తారని అన్నారు. కేతంరెడ్డి వినతికి స్పందించిన మునిసిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ టౌన్ ప్లానింగ్ అధికారులను పిలిపించి తక్షణం ఆ ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో వారికి జనసేన శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరి రవి, కారంపూడి కృష్ణారెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, అమంచర్ల శ్రీకాంత్, హేమంత్ రాయల్, కార్తిక్, జీవన్, జాఫర్, వరప్రసాద్, వినయ్, వెంకటేశ్వరులు, సురేష్, ప్రసాద్, సమీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అసమర్ధ, నీచ ప్రభుత్వం : రెడ్డి అప్పలనాయుడు ఆరోపణ

**ఏలూరు ( జనస్వరం )** : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అసమర్ధ, నీచమైన పరిపాలన కొనసాగిస్తుందని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి అప్పలనాయుడు ఆరోపించారు.. సోమవారం ఉదయం ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా భీమిలి లోను, నెల్లూరు జిల్లాలోను జనసేన నాయకుల పైన, కార్యకర్తల పైన జరిగిన దాడిని ఆయన ఖండించారు.. జనసేన నాయకులను కార్యకర్తలను,ఇబ్బందులు పెడుతూ దాడులకు దిగుతున్నారని, జనసేన నాయకులు, కార్యకర్తల జోలికి ఊరుకునేది లేదని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు.. 2019లో చంచల్గూడా జైలు నుంచి అప్పటి ఎన్నికల ప్రచారంలో ఇది ఢిల్లీకి ఏపీకి జరుగుతున్న పోరాటమని మాతపూర్తి ప్రచారాలు కొనసాగించి అధికారంలోకి వచ్చారని అన్నారు.. సంక్షేమ కార్యక్రమాలు పేరిట పదివేల రూపాయలు ఇచ్చి, 30 వేల రూపాయలు, పన్నులు, ఫైన్లు, వేసి వెనక్కు లాక్కుంటున్నారని, సంక్షేమ పథకాలు నిజమైన పేదవారికి అందుకుండా తమ కార్యకర్తలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు..ఇసుక,మైనింగ్, మట్టి దోపిడీ చేసి కోట్లాది రూపాయలు వైసిపి నాయకులు కొల్లగొడుతున్నారని, దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే సీఎం జగన్మోహన్



రెడ్డి అని అన్నారు.. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు ఆలోచనలకు జనసేన కార్యకర్తలు, నాయకులు పనిచేస్తుంటే, జనసేన నాయకులు పై అవినీతి,గూండా, హత్యా రాజకీయాలు కొనసాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగినంపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, నాయకులు కృపానందం, రెడ్డి గౌరీ శంకర్, బొత్స మధు, కందుకూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## బొబ్బిలి నియోజకవర్గానికి ఎమ్మెల్యేనా? లేక వైసీపీ కార్యకర్తలకే ఎమ్మెల్యేవా?

**బొబ్బిలి ( జనస్వరం )** : తెర్లాం మండలం నందిగాం గ్రామంలో నిన్న స్థానిక MLA శంబంగి చినప్పలనాయుడు గడప గడపకు వైసిపి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుండగా, తెర్లాం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మరడాన రవి ప్రభుత్వ పథకాలు మరియు ఉద్యోగాల విషయంలో MLA వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించగా ఏ పథకాలైనా, ఉద్యోగాలైనా మా పార్టీ వారికి ఇచ్చుకుంటాం కాని మిగతా వాళ్ల సంగతి మాకెందుకంటూ అప్రజాస్వామికంగా మాట్లాడటాన్ని జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు గారు తీవ్రంగా ఖండించారు. ఓవైపు CM జగన్ నగరానికో సొంత ప్యాలెస్ లు, కోట్లలో వ్యాపారాలు, తన చుట్టూ పెత్తందార్లను పెట్టుకుని భయటకు మాత్రం పేదలకు పెత్తందార్లుకు యుద్ధం అంటూ విరుద్ధంగా మాట్లాడుతున్నాడు. ఇంకో వైపు తన MLAలు మా కుటుంబీకులు, మా పార్టీ మనుషులుకే పథకాలు, ఉద్యోగాలు ఇచ్చుకుంటాం మా ఇష్టం అంటూ బరితెగించి బహిరంగంగానే చెప్తుండుడం చాలా విడ్డూరంగా ఉంది అంటూ బాబు పాలూరు గారు ప్రశ్నించారు. ఇలాంటి అప్రజాస్వామిక భాషని



మరోసారి పునరావృతం చేస్తే, ప్రజల తరపున జనసేన పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, మరడాన రవి, వీర మహిళ యందువ యామిని, బొబ్బిలి నాయకులు పల్లెం రాజా, రామకృష్ణ నాయుడు, ఉమ, సత్య, శివ శంకర్, చీమల సతీష్, రాజు, సాయి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల పైన తప్పుడు కేసులు బనాయిస్తే సహించేది లేదు



**ధర్మవరం ( జనస్వరం )** : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ నిన్నటి రోజు వైసీపీ దోపిడీ దొంగల ముఠా చేసిన ర్యాలీనీ వ్యతిరేకిస్తూ జగనన్నకు తోడుగా ఎందుకు ఉండాలంటూ ఇసుక దందా చేస్తున్నందుక, లిక్కర్ మాఫియాకు సపోర్ట్ చేస్తున్నందుక, లేక రాష్ట్రాన్ని దోచుకునేందుకా ఎందుకు తోడుగా ఉండాలో ప్రజలకు తెలియచేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో మీ దోపిడి బయట పడకూడదని ఫ్లెక్సీల నాటకం ఆడుతున్నారని మా నాయకుల పైన తప్పుడు కేసులు బనాయిస్తే సహించేది లేదు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని అలాగే ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి నీకు ఓటు వేసినందుకు ధర్మవరం ప్రజలను శపిస్తున్నావా అంటూ ధర్మవరం ప్రజలకు నువ్వు వెంటనే క్షమాపణ చెప్పాలి లేకపోతే ప్రజలు నిన్ను క్షమించరంటూ తీవ్రంగా మండిపడ్డారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు



**వేమూరు ( జనస్వరం )** : వేమూరు మండలం, మండూరు అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నాయకులు14000 రూపాయలు సహాయం చేయటం జరిగింది. భవిష్యత్తులో మీ కుటుంబానికి జనసేన అండగా ఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది. బాధితులకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. గ్రామా సచివాలయ సిబ్బందితో మాట్లాడి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని కోరారు. జిల్లా కార్యదర్శి సోమరౌతు అను రాధ నియోజవర్గ నాయుకులు బ్రహ్మం, బోడియ్య, చుండూరు మండలం అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి, చుండూరు మండలం ఉపాధ్యక్షులు దేవిరెడ్డి మహేష్, కొమ్ముూరు ఉళక్కిరావు, దేవిరెడ్డి రాజశేఖర్, రెడ్డి విఘ్నేశ్వరరావు, రెడ్డి గోపి కృష్ణ, బొందలపాటి మురళి, ఆలపాటి రాకేష్ పాల్గొన్నారు.

## మృతి చెందిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మర్రెడ్డి శ్రీనివాసరావు

అనపర్తి ( జనస్వరం ) : బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కడియల వీరబాబు మృతి చెందడం జరిగింది. అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గారు పరామర్శించి వారి కుటుంబ పరిస్థితిని చూసి 5000 రూపాయలు మండల జనసైనికులు సమకూర్చిన పదివేల రూపాయలు, మొత్తం 15 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించడం జరిగింది. జనసేన పార్టీ ఎప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందల వీరబాబు, ఎన్ ఆర్ కె ప్రసాద్ రెడ్డి, కోరాడ రామారావు, కర్రీ శ్రీను, సిమ్మ మణికంఠ, పుట్ట రాజు, నాని సిమ్మనూకరాజు, సిమ్మ సోదరులు జనసైనికులు పాల్గొన్నారు.



## ఈ నియంత పాలన పైన యుద్ధం విజయనగరం జిల్లా నుంచే మొదలుపెడదాం



**విజయనగరం ( జనస్వరం ) :** పేదలకు పెత్తందార్లుకు మధ్య జరుగుతున్న యుద్ధం అంటూ ఈ జగన్ ప్రభుత్వం చేస్తున్న వింత ప్రచారాన్ని దుయ్యబడుతూ బాలాజీ జంక్షన్ వద్ద  జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ పిచ్చ వైసిపి పార్టీ వింత పోకడలను నిరసిస్తూ వినూత్నమైన ప్రదర్శన ద్వారా ధీటైన సమాధానం చెప్పడం జరిగింది. పాపం కసాయి వాడు, రక్త రచన, దౌర్జన్యపు నిర్వహణ, నరహంతక దర్శకత్వం: జగన్ అంటూ వైసిపి వారి ఫ్లెక్సీల పక్కనే మన జనసేన పార్టీ తరపున ఫ్లెక్సీలు పెట్టి, చుట్టూ పెత్తందార్లను పెట్టుకుని రౌడీ రాజకీయం చేస్తున్న జగన్ రెడ్డి అతి పెద్ద పెత్తందారి అని, 2024 లో జగన్ & పెత్తందార్లకు పేదల తరపున నిలబడి పోరాడుతున్న జనసేన పార్టీ మధ్యనే ప్రధాన ఎన్నికల యుద్ధం జరగబోతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ గారికి అత్యధిక సీట్లిచ్చి ప్రజలే గెలవనున్నారని ప్రెస్ మీట్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మర్రాపు సురేష్, జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మిడతాన రవి కుమార్, ఆదాడ మోహన్, మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, అప్పారావు, మరడాన రవి, రమేష్ రాజు, చక్రధర్ నాయకులు ఆదినారాయణ, కలిగి అప్పారావు, శ్రీను తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం



**రాజంపేట ( జనస్వరం ) :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ పి యస్ గిరీష కు స్పందనలో వినతి పత్రాన్ని అందజేసిన జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్. రాయచోటి నుండి సుండుపల్లి వయా రాయవరం, పింఛ వరకు రెండు వరసల రహదారి పనులు త్వరతీగతిన పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరారు.  రాయచోటి నుండి సుండుపల్లి వయా రాయవరం, పింఛ, ఆరోగ్యపురం, సొంటవారిపల్లి, పాపన్నగారిపల్లి, తదితర మారుమూల ప్రాంతాలకు సమయానుకూలంగా ఆర్ టీ సి సర్వీసులు ఉండాలన్నారు.  సుండుపల్లి మండల కేంద్రంలో బస్ షెల్టర్ నందు పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు కు తక్షణ నిధులు కింద మంజూరు చేసి ప్రయాణికులు, స్కూల్, కాలేజీ, పిల్లలు, మహిళలు, వృద్ధులు యొక్క నిత్యావసర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాయచోటి నుండి లక్కిరెడ్డిపల్లి వయా వర్రీకుంటపల్లె, జె వడ్డిపల్లెకు ఆర్ టి సి సర్వీసులు ప్రస్తుతం అక్కడ ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు పడుతున్న సమస్యలు గుర్తించి గతంలో మార్దిరి ఆర్ టి సి సర్వీసులు ఉండాలని కోరడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యలు కొరకు త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, పలువురు సమస్యలు పట్ల భాదితులు పాల్గొన్నారు.

## మహమ్మద్ బిన్ తుగ్లక్ మళ్లీ పుట్టాడా అనిపిస్తుంది : గునుకుల కిషోర్



**నెల్లూరు ( జనస్వరం ) :** ఈ పరిపాలన చూస్తుంటే పాపం పసివాడు తరాలు మారిపోయినా రాజరికం ముగిసి పోయిందని తెలుసుకోలేకపోతున్నాడని మీడియా ముఖంగా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆ రోజుల్లో పదిమంది మంచి గురించి ఆలోచించకుండా కేవలం సొంతానికి ఆలోచించి పతనం అయిపోయిన ఆ రాజు గారిని చూసి అయినా తెలుసుకోలేక పోయారు. తనను తాను హెచ్చించుకోవడం ఎలా అని తప్పిస్తే వేరే ఆలోచన లేకుండా పోయింది,ఏమి చేస్తే రాష్ట్రం బాగుపడుతుందని ఆలోచించడం మానేసి ఫ్లెక్సీలు కట్టుకుంటూ పిచ్చి చేష్టలు చేస్తున్నారు. అధికారులు వారి నిర్ణయానికి కొమ్ము కాస్తున్నారు.ఒక అధికారి చూస్తే మనోభావ వ్యక్తికరణం ప్రజాస్వామ్యంలో ఒక భాగం మీరు కూడా కట్టుకోండి అన్నారు. తీరా కట్టడానికి పోతే మరొక అధికారి వచ్చి ఇది కమిషనర్ పర్మిషన్ తీసుకోవాలి, అని చెప్తున్నారు పోనీ కట్టినవాటికి పర్మిషన్లు చూపించలేకపోతున్నారు. పర్మిషన్లు పరిశీలించే పరిధి మీది కానప్పుడు మా ఫ్లెక్సీలు పర్మిషన్లు ఎందుకు అడుగుతున్నారంటే జవాబు లేదు. కేవలం పబ్లిసిటీ కి పరిమితమైంది ఈ వైసీపీ ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడాల్సిన అధికారులు కూడా చూస్తూ మిన్నకున్న పరిస్థితి. గత మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు గురించి ఆందోళన చేస్తున్న అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఇక స్థానిక నాయకులు పెత్తందారులు ఆయన నిర్ణయాలకు మడుగులు ఒత్తుతున్నారు.పిచ్చి పిచ్చి నిర్ణయాలతో పార్టీ పరువు పోతుందని తెలిసినా కావాలని పల్లకిలో మోస్తున్నారు. పేద ప్రజల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు నిజంగా చిత్తశుద్ధి పేదల మీద ప్రేమ ఉంటే ఎప్పుడో కట్టిన హౌస్ ఫర్ ఇల్లు ఇప్పటిదాకా ఎందుకు పంచలేదు. షాదీ తోఫా ఇస్తానని అనేక రకమైన షరతులు పెట్టి వందలో ఇద్దరికి కూడా రాకుండా చేశారు. దళితులకు అందాల్సిన లోన్లు అయితే వారు వాటిపై ఆశలు వదులుకున్న పరిస్థితి. ఇక విచ్చలవిడిగా పేద వర్గానికి చెందిన భూములు దొంగ ఇసుక గ్రావెల్ అక్రమ రవాణా తోతల మనకులవుతూ వచ్చిన డబ్బును ఏం చేయాలో తెలీక ఇలా ఫ్లెక్సీలు కట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## జనసేనానిని హేళన చేస్తూ పెట్టిన ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్



**పాలకొల్లు ( జనస్వరం ) :** పట్టణంలో అధికార పార్టీ అహంకారంతో జనసేన నాయకుడిని హేళన చేస్తూ ఫ్లెక్సీలను పెట్టారని జనసేన నాయకులు ఆరోపించారు. ప్రశాంతంగా ఉండే పాలకొల్లు పట్టణాన్ని రాజకీయంగా మనుషుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు జనసైనికులు మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. వెంటనే అధికారులు తొలగించాలని పాలకొల్లు మున్సిపల్ కమిషనర్, MRO, పాలకొల్లు ఎస్ఐకి వినతి పత్రాలు ఇచ్చారు.

## వైసీపీ ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం



**ఆత్మకూరు ( జనస్వరం ) :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వైఎస్ఆర్సిపి పార్టీ వారు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కించపరిచే విధంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలంటూ ధర్నా చేశారు. ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు కలిసి ఆత్మకూరు బస్టాండ్ లోని జనసేన పార్టీ ఆఫీస్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ వారు వేసిన ఫ్లెక్సీల్లో పవన్ కళ్యాణ్ గారిని కించపరిచే విధంగా చూపడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు. వైయస్సార్సీపి వారు ఫ్లెక్సీలలో వేసిన విధంగా రాబోయే ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమో లేక సామాన్య ప్రజానీకానికి రాక్షస పాలనకు మధ్య జరిగే యుద్ధమో రాబోయే ఎన్నికల్లో ప్రజలే తెలియచేస్తారని అంతవరకు ఓపిక పట్టాలని తెలిపారు. అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్రానికి తాము చేసిన మంచిని చెప్పుకొని ఓట్లు అడగడం రాజకీయ పార్టీల ఆనవాయితీ. లేదా గతంలో అధికారంలోకి రాకముందు తాము ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేసామో తెలుపుకొని, మళ్లీ తిరిగి మమ్మల్ని అధికారంలోకి తీసుకొని వస్తే ఇప్పుడు ఇవ్వబోయే హామీలను అమలు చేస్తామని చెప్పడం కూడా ఆనవాయితీ. కానీ ఈ రెండు విషయములలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శ్రీధర్ తెలిపారు. ఈ నాలుగేళ్ల పాలనలో లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాలా అంచున వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని నిలిపిందని తెలిపారు. ఎంతగా దివాలా తీసిందో చెప్పేందుకు స్పష్టమైన ఉదాహరణగా ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేక ఆర్థిక శాఖ మంత్రి, అప్పుల శాఖ మంత్రిగా మారి కేంద్ర ప్రభుత్వ పెద్దల చుట్టూ తిరగడం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక దివాలా తనానికి నిదర్శనం. తెచ్చిన లక్షల కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్రానికి ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధికి తద్వారా యువత యొక్క ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకు తోడ్పడ్డారా అంటే అదీ లేదు. రాష్ట్రానికి జీవనాడియైన పోలవరం ప్రాజెక్ట్ గత ప్రభుత్వ హయాంలో 70% పైగా పనులు పూర్తయ్యాయని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి తెలపడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో కేవలం 4 శాతం పనులు మాత్రమే జరిగాయి అంటే వ్యవసాయ రంగం మరియు సాగునీటి రంగం పైన ఈ ప్రభుత్వ యొక్క చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుంది. ఈ ప్రభుత్వం సాగునీటి రంగంలో ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించింది.ఈ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్వహణ ఖర్చులను కూడా విడుదల చేయని కారణంగా పులిచింతల గేట్లు కొట్టుకొని పోవడం, పింఛా మరియు అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం, వేలాది ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించడం మనకందరికీ తెలిసిందే. దెబ్బతిన్న సోమశిల ప్రాజెక్టు ముందు బాగాన ఉన్న అఫ్రాను మరియు కరకట్టలను యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేయవలసి ఉన్నప్పటికీ,గత మూడు సంవత్సరాలుగా అందుకు అవసరమైన నిధులను విడుదల చేయని కారణంగా,సోమశిల ప్రాజెక్టు ప్రమాదపు అంచులలో ఉండడం మనకు అందరికీ తెలిసిందే. పరిశ్రమలను ప్రోత్సహించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించవలసిన ప్రభుత్వం కేవలం కక్షగట్టి అమరాన్ వంటి దిగ్గజ సంస్థలను తెలంగాణ కు తరిమి వేయడం ద్వారా యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల పట్ల ఈ ప్రభుత్వము యొక్క చిత్తశుద్ధి ఏర్పాటుతో మనకు అర్థమవుతుంది. కనీసం గత ప్రభుత్వంలో వేసిన రోడ్లకు పడ్డ గుంటలు కూడా పూడ్చలేని స్థితిలో ప్రభుత్వ ఉండడం ఎంతో శోచనీయం. ఈ విధంగా ఈ రంగం ఆ రంగం అని కాకుండా అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం విఫలమైన విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమైంది. ఇక గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒకటి కూడా అమలు చేయలేని స్థితిలో ప్రభుత్వ ఉంది. మచ్చుకు ఉదాహరణగా కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న పెద్దలు, కేంద్రం ముందే మెడలు ఉంచి మోకరిల్లవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలి. తమపై ఉన్న ఈ.డి మరియు సి.బి.ఐ కేసుల నుండి అరెస్టు విషయంలో వెసులుబాటు పొందేందుకే ప్రత్యేక హోదాను అడగలేక ఈ ప్రభుత్వం చేతులెత్తేసిందని ప్రజలు భావిస్తున్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానన్న పార్టీ పెద్దలు ఈరోజు దేశంలో ఎక్కడా లేని నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి తమ జోబులు నింపుకుంటున్న విషయాన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారు. అదేవిధంగా అమరావతి రాజధాని విషయంలో, ప్రభుత్వ ఉద్యోగుల సిబిఎస్ రద్దు చేస్తానన్న విషయంలో ప్రభుత్వం యొక్క మోసపూరిత, కక్షపూరిత విధానాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కచ్చితంగా రాబోయే ఎన్నికలు సామాన్య ప్రజలకు రాక్షసపాలనకు మధ్య జరిగే యుద్ధంగా ప్రజలు భావిస్తున్నారని గుర్తుంచుకోవాలి. కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని సాగనంపే విధంగా ప్రజలు తమ తీర్పును ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని మండల స్థాయి నాయకులు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ తొలగించాలని డిమాండ్ చేసిన పేడాడ రామ్మోహన్ రావు



**ఆముదాలవలస ( జనస్వరం )** : ఆమదాలవలస నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా వైసీపీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీ తక్షణమే తొలగించాలని జనసేన నాయకులు కోరారు. ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు డిమాండ్ చేస్తూ SP ఆఫీస్ కి మరియు మున్సిపల్ కమిషనర్ కు కంప్లైంట్ చేసిన అప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఫ్లెక్సీ తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ రోడు పై బైఠాయించడం జరిగింది. ఈ ప్రక్రియలో పోలీసులు కి జనసేన నాయకులకు మధ్య తోపులట జరగడంతో నాయకులును, కార్యకర్తలను దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్ లాక్కుంటూ తీసుకువెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పాత్రుని పాపారావు, MPTC విక్రమ్ అంపిలి, సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళి మోహన్, మజ్జి రాంబాబు,సేపెన రమేష్, సిర్లపు గణేష్, పైడి ధనుంజయ్, తోట అప్పల రాజు, కరునాసగర్, చిన్ని, రాము, యశ్వంత్,రామకృష్ణ, చిట్టి బాబు, రాధా కృష్ణ, కిరణ్, మన్మథ, మరియు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి : మహబూబ్ మస్తాన్



**ఆత్మకూరు ( జనస్వరం )** : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలనతో రాష్ట్ర ప్రజలు కష్టాలు పడుతున్నారని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు షేక్ మహబూబ్ మస్తాన్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నెల్లూరు జిల్లా పలు నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ గారిని కించపరుస్తు ఫెక్సీలు ఏర్పాటు చేయడము ప్రభుత్వానికి చేతకానితని నిదర్శనం అని అన్నారు. ముఖ్య మంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వంలో మద్యం లిక్కర్, ఇసుక మైనింగ్ గ్రావెల్ మాఫియాతో పాటు హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు త్వరలో వైసీపీ ప్రభుత్వానికి, జగన్ రెడ్డికి తగిన బుద్ధి రాష్ట్ర ప్రజలు చెప్తారని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి కించపరుస్తూ ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీలను తొలగించని ఎడల జనసేన పార్టీ తరఫున నుంచి జగన్ రెడ్డి కించపరిచే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని షేక్ మహబూబ్ మస్తాన్ వైసిపి ప్రభుత్వం కు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ను అసభ్యకరంగా వేసిన ఫ్లెక్సీలను తొలగించిన రోసనూరు సోమశేఖర్




**సూళ్ళూరుపేట ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని అవమానించే విధంగా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా పబ్లిక్ ప్లేస్ లో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు అధికార వైసిపి నాయకులు పెట్టారు. ప్రభుత్వం నాయుడుపేట పట్టణంలోని వివిధ కూడళ్ళలో వేయడం హేయమైన చర్య అని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ మీడియా ముఖంగా వైసిపి దుశ్చర్యలపై ధ్వజమెత్తారు. రాజకీయాల్లో పొత్తులు అనేటివి సర్వసాధారణం, ఆ పొత్తులను దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ గారి ఫోటోని వ్యంగంగా ఫ్లెక్స్ లో వేయడం మనసుకు ఎంతో బాధించి పవన్ కళ్యాణ్ గారి ఫోటోని మాత్రమే ఫ్లెక్స్ నుండి తొలగించామని అన్నారు. లా అండ్ ఆర్డర్ దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా ఏ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య విద్వేషాలు రాకుండా ఫ్లెక్స్ ని అలాగే ఉంచామన్నారు. ఈ విషయమై నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ గారికి పలు మార్లు ఫోన్ కాల్ చేసిన స్పందించకపోవడంతో స్థానిక నాయుడుపేట పోలీస్ స్టేషన్లో SHO గారిని కలిసి జరిగింది వివరించి ఫ్లెక్సీలను తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని స్థానిక వైసీపీ శాసనసభ్యులు ఇలాంటివి ప్రోత్సహించడం సబబు కాదు అని జనసేన కార్యకర్తల మనోభావాలతో చెలగాటం ఆడే ప్రయత్నాలు చేయొద్దు అని సోమశేఖర్ సూటిగా తెలియజేశారు. ఏ పార్టీ కార్యకర్త అయినా నాయకులైన ప్రజల కోసమే పని చేయాలి తప్ప ఇలా విద్వేషాలు రెచ్చగొట్టే పనులు చేయడం సమాజానికి కీడు చేయడం లాంటివి అని తెలియజేశారు.

## మనోభావాలు దెబ్బతినేలా ఉన్నఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్



**చీపురుపల్లి ( జనస్వరం )** : మనోభావాలు దెబ్బతినేలా ఉన్న ఫ్లెక్సీ లను తొలగించాలని, అలా స్పందించన పక్షంలో ఆ ఫ్లెక్సీలు మేము తొలగిస్తామని జనసేన నాయకులు అన్నారు. వైసీపీ వారు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కించపరిచేలా చీపురుపల్లి జంక్షన్, మరియు గరివిడి లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ను తక్షణమే తొలగించాలని, అలా లేని పక్షంలో వాటిని మేమే తొలగిస్తాం అని DSPకి, CIకి, చీపురుపల్లి, గరివిడి మండలాల SI లకు జనసేన పార్టీ తరుపున రిప్రజెంటేషన్ అందజేసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దురహంకారంతో తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కించపరుస్తూ పలు ప్రాంతాలు, కూడళ్ళలో “పేదలకు, పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం” అంటూ సీఎం జగన్ మోహన్ రెడ్డి గారిని ఒక జంబో రాక్షసుని అవతారంలో ఉండే విధంగా పెట్టి పవన్ కళ్యాణ్ గారిని ఆ రాక్షసుడు తినేస్తాడు అనే అర్థం వచ్చే విధంగా ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేశ్, బోడసింగి రామకృష్ణ, దన్నన యేసు, గెడ్డి గొల్ల బాబు, చందక బాలకృష్ణ, జగదీష్, గిడిజాల చిరంజీవి, సత్యనారాయణ, శంకర, విసినిగిరి శ్రీను, ధనుంజయ్, మురళీకృష్ణ, పెద్ది జగదీష్,వీరమహిళ పెద్ది రత్నం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కాలేజీలో ఆత్మహత్యకు గురైన వర్షిని కుటుంబాన్ని పరామర్శించిన పూల శివప్రసాద్



**పుట్టపర్తి ( జనస్వరం )** : కొత్తచెరువు మండలం బైరాపురం గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని అనంతపురం ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో చదువుతోంది. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్ వారి తల్లిదండ్రులని పరామర్శించి ఏమైంది అని అడగగా వర్షిని వేసవి సెలవులు ముగించుకొని కాలేజీకి తన చిన్నాన్న కొడుకు తీసుకువెళ్లగా అది చూసిన అక్కడ పనిచేసే అనురాధ వర్షినిని తన సోదరునితో అక్రమ సంబంధం అంటగట్టే విధంగా చాలా నీచంగా మాట్లాడి ఆ విద్యార్థిని మానసికంగా కృంగదీసింది ఈ కారణంగా భావోద్వేగానికి గురైన వర్షిని తోటి విద్యార్థులు కాలేజీకి వెళ్లగానే అక్కడ రూమ్ లో ఉరేసుకున్నది అని వారి తల్లిదండ్రులు తెలియపరిచారు. వర్షినికి ఫిబ్రవరిలో పోస్టల్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగం రాగా ఉద్యోగంలో చేరడానికి టిసి కావాలని అడిగితే ఇది ఒక ఉద్యోగమేనా అంటూ హేళన చేసి టీసీ ఇవ్వలేదని తెలిసింది. మధ్యాహ్నం రెండు గంటలకి వర్షిని చనిపోయిందని తెలిస్తే మూడు గంటల తర్వాత వారి తల్లిదండ్రులకు తెలియపరిచారు. కాలేజీ యాజమాన్యం గంట సేపు ఏం చేసింది..? స్థానిక పోలీసు వారు వర్షిని తల్లిదండ్రులు రాగానే వారి స్టేట్మెంట్ ప్రకారం కంప్లైంట్ తీసుకుంటామన్న పోలీసులు వారి కంప్లైంట్ ఎందుకు తీసుకోలేదు.? తనకు వచ్చింది ఎవరు అని విచారించకుండా, వారి తల్లిదండ్రులకు చెప్పకుండా వర్షిని సోదరినితో అక్రమ సంబంధం గా పోల్చి దుర్భాషలాడి మంచి భవిష్యత్తు ఉన్న వర్షిని ప్రాణాలు తీసుకున్న ఈ కాలేజీ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము అని పూల శివప్రసాద్ తెలిపారు.

## విశాఖ జనసేన నాయకుల అక్రమ అరెస్ట్




**విశాఖపట్నం ( జనస్వరం )** : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా వైసీపీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీ తక్షణమే తొలగించాలని ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ ఉషా కిరణ్ నాయకులు బొడ్డేపల్లి రఘు, సంకు వెంకటేశ్వరరావులతో కలసి శాంతియుత నిరసన ధర్నాకు కూర్చుంటే పోలీస్ యంత్రాంగం ఉషా కిరణ్, తెలుగు లక్ష్మి, మూగి శ్రీనివాస్, జికె, చుక్క ప్రసాద్, రాయపురెడ్డి కృష్ణలను అక్రమ అరెస్టు చేసి వారిమీద 143, 341, 427, 153(ఎ) కేసులు నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో నీరుకొండ దివాకర్, బోడసింగి శ్రీధర్, అడబాల నాని, అలతి మురళీకృష్ణ, గొఉపిల్లి శివ, మేరుగ నూకరాజు, పట్టిం రాజు, వర్మ, శిశిర్, సురేంద్ర, సీతారాం, దామోదర్, ఫణీంద్ర వర్మ, పీతా రామ్ శివ కుమార్, సుభాన్, మడక గౌరీ, రాజీవ్, రేఖ, దేవి, శెట్టి బిల్లి శ్రీను వీరమహిళలు ఫ్లోర్ లీడర్ బీసెట్టి వసంత లక్ష్మి, ఎడ్ల కళావతి, మహిళా కొర్డినేటర్లు త్రివేణి, శ్రీమతి నాగలక్ష్మి, యజ్ఞశ్రీ, రూప, గుమ్మడి నందిత, కార్పొరేటర్ కందుల నాగరాజు, గుడివాడ అప్పారావు, గరికన రవి, సేనాపతి సోమశేఖర్, యజ్జల పవన్ సునీల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణంలో కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇళ్లల్లోకి నీరు



**గుడివాడ ( జనస్వరం )** : గుడివాడ పట్టణ స్థానిక సత్యనారాయణపురంలో ఒక మోస్తారు వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిండిపోయి ఇల్లల్లోకి నీరు చేరి ఒంటరిగా ఉంటున్న ఒక వృద్ధతల్లి అవస్థలు పడటంతో జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ ఆ తల్లిని సురక్షిత ప్రాంతానికి చేరదీసి మానవత్వాన్ని చాటడంతో అక్కడ ఉన్న స్థానికులు Rk ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మండు వేసవిలో ఒక మోస్తారు వర్షానికి డ్రైనేజీలు నిండిపోయి ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దయచేసి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ పూడికలు తీయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.

## సర్వేపల్లిలో బొబ్బేపల్లి సురేష్ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన



**సర్వేపల్లి ( జనస్వరం )** : నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం పంటపాలెం పంచాయతీ వుట్ల బలిజ పాలెం నందు అదివారం జనం కోసం జనసేన 18వ రోజు కార్యక్రమాన్ని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని పంటపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 50 కుటుంబాలు పైబడి నివాసం ఉంటున్న ఊట్ల బలిజిపాలెం ఇక్కడ పేద కుటుంబీకులే నివాసం ఉంటున్నారు. అయితే ఈ చుట్టుపక్కల ఆయిల్ కంపెనీలు నడుస్తున్నాయి, ఈ ఆయిల్ కంపెనీల నుంచి వచ్చేటువంటి దుర్వాసన కావచ్చు, అదేవిధంగా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను భూగర్భంలోకి వదిలే యడంతో చుట్టుపక్కల బోర్లలో వచ్చే నీళ్లు అద్వానంగా ఉండడంతో ఇక్కడ గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ ఆయిల్ కంపెనీల నుంచి ప్రతి సంవత్సరం కూడా ఈ చుట్టుపక్కల గ్రామస్తులకు ప్యాకేజీ అమౌంట్ ఇస్తామని చెప్పడం జరిగింది. అందులో భాగంగా ఎన్నికలకు ముందు మాత్రం నాయకులు వాగ్దానాలు చేస్తున్నారు కానీ పూర్తిస్థాయిలో ఈ గ్రామస్తులకు ప్యాకేజ్ అమౌంటు అందడం లేదు. కొంతమందికి మాత్రం ఇస్తున్నారు. మిగిలిన వారికి మాత్రమే ఎందుకు ఇవ్వడం లేదు అని చెప్పి మేము జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా కొంతమందికి పెన్షన్ రావడం లేదు. కొంతమందికి పూర్తిగా ఇల్లు ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. జనసేన పార్టీ నుంచి ఒకటే డిమాండ్ చేస్తున్నాం మీరు ప్రతి 50 కుటుంబాలకి ఒక వాలంటరీ వ్యవస్థని పెట్టారు. మరి ఎందుకని పూర్తిగా పూర్తిస్థాయిలో ఈ గ్రామస్తులకి న్యాయం జరగలేదు. ఇకనైనా సరే కళ్ళు తెరిచి మిగిలిన వారికి ప్యాకేజీ అమౌంటు ఇస్తారా.. లేదంటే వాళ్లకు అండగా నిలబడి జనసేన పార్టీ పోరాటం చేయడానికి సిద్ధమే. అదే విధంగా 2024లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుంది. మా అధినేత పవన్ కళ్యాణ్ గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు అన్నిటిని జనసేన పార్టీ పరిష్కరిస్తుంది అని చెప్పి మీడియా పూర్వకంగా తెలియజేస్తున్నానని సురేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల యువజన నాయకుడు రహమాన్,వెంకటాచలం మండల నాయకుడు శ్రీహరి, రాజా తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చమంటే జనసేన నేతలపై దాడులు



పార్వతీపురం ( జనస్వరం ) : బలిజిపేట మండలం, బర్లి గ్రామంలో వైసిపి MLA జోగారావు పర్యటన నేపథ్యంలో మా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బంకురు పోలినాయుడు, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి గంట్యేడ స్వామి నాయుడు బర్లి గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం చాలా ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాకాలంలో ఊరంతా చాలా దుర్బలంగా ఉంటుందని MLA గారికి వివరించబోతే, MLA మరియు వారి అనుచరులు బుడితి క్రిష్ణ మరియు పాలవలస మురళి దుర్భాషలాడుతూ MLA సమక్షంలోనే జనసేన నేతలిద్దరిపై భౌతిక దాడికి దిగడం ఈ వైసిపి వాళ్లు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం కాదా అని బాబు పాలూరు ప్రశ్నించారు. జగన్ రెడ్డి "పేదలకు పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధం" అంటూ వింత నాటకాలు ఆడుతూ విపక్షాలపై వ్యంగ్యంగా బ్యానర్లు పెట్టిస్తూ ప్రజలను మోసం చేస్తుంటే, ఈ MLA లు, వైసిపి నాయకులు మాత్రం ప్రజల తరఫున సమస్యలపై నిలదీస్తుంటే సామాన్య కార్యకర్తలు, ప్రజల మీదకి సైతం భౌతిక దాడులకు దిగుతున్నారు. MLA చుట్టూ దొంగ నోట్లు చలామణి చేసేవాళ్లని, రియల్ ఎస్టేట్ దందా నిర్వహించే పెత్తందార్లను పెట్టుకుని మీ వైసిపి ప్రభుత్వం పేదవాళ్లపై యుద్ధం చేస్తున్నారని, ఈ విషయం ప్రజలు గ్రహించారు కాబట్టే మీరు ఎక్కడకి వెళ్లినా తిరుగుబాటు చేస్తున్నారని బాబు పాలూరు దుయ్యబట్టారు. నిన్నటి భౌతిక దాడి అంశాన్ని ఊరికే వదిలిపెట్టమని, దాడి చెయ్యడమే కాకుండా బంకురు పోలినాయుడు కుటుంబ సభ్యులను పిలిచి బెదిరించడం కూడా చేసారని, ఈ విషయంపై స్థానిక SI గారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో చాలా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, మీ అధిష్ఠానం కుయ్యుక్తులను క్షేత్ర స్థాయిలో అమలు చెయ్యాలని చూస్తే జనసేన పార్టీ తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని బాబు పాలూరు, బంకురు పోలినాయుడు, గంట్యేడ స్వామినాయుడు, రగుమండ్ల అప్పలనాయుడు, N ఆదినారాయణ, మామిడి సత్యనారాయణ, శ్రీను, సంతోష్, అచ్యుత, రాజు తదితర జనసైనికులు మీడియా ముఖంగా హెచ్చరించారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో మత్స్యకార ఆత్మీయ సభ



**నెల్లిమర్ల ( జనస్వరం )** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటేనే మా నమ్మకం అని, జగన్ అంటే అమ్మకం అని రాష్ట్ర జనసేన పార్టీ మత్స్యకార నేతలు బొమ్మిడి నాయకర్ మూగి శ్రీనివాసరావు అన్నారు. భోగాపురం మండలంలోని ముఖ్యాం పార్టీ ఇంచార్జి గ్రామంలో నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మత్స్యకారులను లోకం మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్యకారుల ఆత్మీయ సభలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర జనసేన పార్టీ మత్స్యకార నేతలు అధికార పార్టీ అనుసరిస్తున్న దాష్టీ కంపై దుమ్మెత్తిపోశారు. వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. బటన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మత్స్యకార భరోసా పథకంతో మత్స్యకారుల జీవితాలు మరింత అంధకారంలోకి నెట్టబడ్డాయని అన్నారు. మత్స్యకార బతుకుల్లో వెలుగులు నింపే ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. రాష్ట్రంలో సుమారు కోటి జనాభా ఉన్న మత్స్యకారుల సామాజిక వర్గాన్ని అధికార పార్టీ నేతలు ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారే తప్పా, మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. జనసేన పార్టీకి మద్దతు ఇస్తే మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కొన్ని వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్న మహిళా పారిశ్రామిక వేత్త లోకం మాధవిపై కక్ష్య సాధింపులకు పాల్పడుతున్న స్థానిక ఎమ్మెల్యేకి రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. నియోజకవర్గంలో మంచినీటిని కూడా ఇవ్వలేని ఇలాంటి బడ్డుకొండ లాంటి ఎమ్మెల్యేలు మనకు అవసరమా..... అని అన్నారు. అతని ఇంటి పేరులోనే ఉంది పెద్ద అక్రమాల అండగా ఉంటామన్నారు. అదేకాకుండా నెల్లిమర్ల నియోజకవర్గం ప్రజలు కూడా మాధవిని గెలిపించి, వేత్తలు అసెంబ్లీకి ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా నేతలు ఘంటశాల వెంకట లక్ష్మీ ప్రశాంతి, యువ నేతలు చీకటి మహేష్ మిరాకిల్ అధినేత లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మత్స్యకారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ (బొమ్మిది నాయికర్, రాష్ట్ర జనసేన పార్టీ మత్స్యకార మూగి శ్రీనివాసరావు అన్నారు. ఏ కులవృత్తుల వారికి లేని వికాస్ విభాగం చైర్మన్, నర్సాపురం నియోజక వర్గం:జనసేన అంక్షలు మత్స్యకారులకు మాత్రం ఎందుకు పెడుతున్నారని అన్నారు. రెండు నెలల వేట నిషేధ కాలంలో పరిహారం ఇవ్వాలని, కానీ ఈ ప్రభుత్వం రూ.10వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని అన్నారు. తన మాయ మాటలతో మోసం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర జనసేన పార్టీ మత్స్యకార వికాస్ విభాగం చైర్మన్ బొమ్మిడీ నాయకర్ ఆరోపించారు. చేపల వేట సమయంలో ప్రమాదవ శాత్తూ మరణిస్తే రూ.10లక్షలు నష్టం పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీ ఎక్కడ అమలవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. అన్నారు. మత్స్యకారులు జన సముద్రంలో మరణించిన ఏ ఒక్క మత్స్యకారుదులైనా సేన పార్టీని ఆదరించాలని పరిహారం అందజేసారా... అని ఆయన ప్రశ్నించారు. కావునా కోరారు. సొంత నిధులతో మత్స్యకార సోదరులు పెద్ద మనసుతో ఆలోచనా చేసి మత్స్యకార గ్రామాలకు తాగ జనసేన పార్టీకి మద్దతు ఇచ్చి, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గాజు నీరు అందిస్తున్నానని తెలిపారు. గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనసేన పార్టీ మత్స్యకార మహిళా నేతలు వెంకట లక్ష్మి ప్రశాంతి, యువ నేతలు పాల్గొన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి రూ.20లక్షలు ఖర్చు చేస్తా: (లోకం మాధవి, నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ప్రజా సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా నేను నియోజక వర్గంలో పర్యటిస్తు న్నాని నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ మహిళా నాయకురాలు లోకం మాధవి ప్రభుత్వం చేయాల్సిన పనులను నేను చేస్తున్నానని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ ను కించపరుస్తూ వైసీపీ ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలిగించాలి

**గూడూరు ( జనస్వరం )** : గూడూరు పట్టణంలో వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో పవన్ కళ్యాణ్ ఫోటో అభ్యంతకర రీతిలో ఉందని వెంటనే ఫ్లెక్సీలు తొలిగించాలని గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త తీగల చంద్రశేఖర్ డిమాండ్ చేసారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మునిసిపల్ ప్రత్యేక అధికారి ఆర్డిఓ కిరణ్ కుమార్, సీఐ దశరదరామ రావు, మునిసిపల్ మేనేజర్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పట్టణంలో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టి ఆందోళనకరమైన పరిస్థితులను నెలకొల్పేందుకే వైసీపీ ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణమాలు పట్టణంలో జరగకుండా మంచి వాతావరణం నెలకొల్పే దిశగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జనసైనికుల మనోభావాలు కించపరిచేల ఏర్పాటు చేసిన బ్యానర్లు వెంటనే తొలగించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ కుమార్ మాట్లాడుతూ గూడూరులో రాజకీయ పార్టీలను కించపరిచే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ఇప్పటివరకు లేదని, దీని వల్ల గొడవలు జరిగే అవకాశం ఉందన్నారు. ఫ్లెక్సీలు తొలగించకపోతే ప్రతిగా వైసీపీ నాయకుల ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్సులు విష్ణు, వంశీ, సూర్య ప్రతాప్, రఘు, కార్యదర్శులు శంకర్, ఓంకార్, సాయి, పాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకులు రెచ్చగొట్టే పనులు మానుకోవాలి : రేఖా గౌడ్




**ఎమ్మిగనూర్ ( జనస్వరం )** : పేదలకు పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం అని పేరుతో వైసీపీ నాయకుల వేయించిన ఫ్లెక్సీలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మెగా అభిమానులు మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రేఖా గౌడ్ అన్నారు. వైసీపీ వారు వేసిన బ్యానర్లకు నిరసనగా సోమప్ప సర్కిల్ నందు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై మస్తాన్ వల్లి, కి మరియు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, కి ఫ్లెక్సీలు తొలగించాలని వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా రేఖ గౌడ్ మాట్లాడుతూ ఫ్లెక్సీలు పర్యావరానికి హానికరం అంటూ ఫ్లెక్సీలు నిషేధం అనే జీవో విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు ఇలాంటి ఫ్లెక్సీలు ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల మెగా అభిమానులను జనసైనికులను అనవసరంగా రెచ్చగొడుతున్నారని ఇలాంటి ఫ్లెక్సీల వల్ల ఎలాంటి ఉపయోగం ఉన్నదని ఈ ఫ్లెక్సీలు మీద పెట్టే దృష్టి పాలనపై పెట్టి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే విషయంపై పెట్టాలని 45 ఏళ్ల అయినా వితంతులకి పెన్షన్ ఇచ్చే విషయంపైనా దృష్టి పెట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఫ్లెక్సీలు మళ్ళీ ముద్రిస్తే అందుకు దీటుగా జనసేన కూడా ఫ్లెక్సీలు ముద్రిస్తుందని ఆతర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసా రవి ప్రకాష్, రాహుల్ సాగర్, కర్ణం రవి, బజారి, షబ్బీర్, ప్రసాద్, రాము, రషీద్, మల్లి, అక్బర్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్సంతో పంట నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలని డిమాండ్



**రాజంపేట ( జనస్వరం )** : గాలి వాన బీభత్సంగా రావడంతో సుండుపల్లి మండలంలో సుండుపల్లి గ్రా మ పం చా యి తీ , తి మ్మ స ము ద్రం గ్రామపంచాయితీ, తదితర గ్రామాలలో మండల వ్యాప్తంగా విపరీతమైన పంట నష్టం జరిగింది. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ అక్కడ ప్రాంతాల్లో పర్యటించి మాట్లాడుతూ ప్రకృతి రిత్యా వచ్చిన గాలికి ఎన్నో మామిడి చెట్లు నేల రాలాయి. చేతికి అందివచ్చిన పంట నోటి వరకు రాకుండా రైతులకు అపారమైన నష్టం జరిగింది. కావున ప్రతి ఒక్క రైతును ఆదుకోవాలని వారికి జరిగిన నష్ట పరిహారం చెల్లించాలని, సంభంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సందర్శించి వారికి జరిగిన నష్ట పరిహారం అంచనా వేసి ప్రభుత్వం తరపున చెల్లించాలని జనసేన తరపున డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తరపున నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30,000 వేలు నుండి 40,000 వేలు వరకు నష్టపరిహారం చెల్లించాలని జనసేనపార్టీ తరపునడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు, గ్రామపెద్దలు, స్థానిక గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజల్లోకి చేరువ అవుతున్న బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**సర్వేపల్లి ( జనస్వరం )** : జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో కొన్నిచోట్ల పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అనే కొటేషన్తో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇందులో పేదలు ఎవరు?. పెత్తం దారులు ఎవరు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ. లక్ష కోట్లు అవినీతికి పాల్పడిన వ్యక్తి పేదవాడ. దేశంలో తొమ్మిది ప్రాంతాలలో భారీ ప్యాలెస్లు కలిగిన వ్యక్తి పేదవాడ. దేశంలో రూ. లక్ష కోట్లు అవినీతి చేసిన ముఖ్యమంత్రిలలో మొదట వ్యక్తి ఎవరు అని అంటే మొదటి వరుసలో ఉండే వ్యక్తి పేదవాడ. ఎవరు పేదవాడు పాపం ఈ పసివాడు పేదవాడా. పాపం పసివాడు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు దాటితే ఇప్పటివరకు రాష్ట్ర రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి. కొండలని కూడా వదలకుండా రూ.కోట్ల రూపాయల గ్రావెల్ మాఫియాకి పాల్పడిన పాపం పసివాడు చాలా పేదవాడు. ప్రజలు పాపం పసివాడిని బయట ఉంచితే ఇబ్బంది కాబట్టి త్వరలోనే లోపలికి పంపిస్తారు. మా మనోభావాలు దెబ్బతినే విధంగా మా అధినేత పవన్ కళ్యాణ్ గారి ఫోటోని అందులో ప్రచురించి ఫ్లెక్సీలు వేయడం రాష్ట్ర ప్రభుత్వానికి ముగింపు దశ ఈ ఫ్లెక్సీలను తొలగించకపోతే జనసేన పార్టీ ఉవ్వెత్తిన ఎగిసిపడుతుంది. పాపం పసివాడు మాత్రం గుహలోకి పోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నిశెట్టి మల్లికార్జున్, ఆస్తోటి రవికుమార్, రామిరెడ్డి, శ్రీహరి, సందీప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు




**కైకలూరు ( జనస్వరం )** : జనసేనానిని పవన్ కళ్యాణ్ గారిని కించపరిచే విధంగా కైకలూరు నియోజవర్గం కలిదిండి మండలంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు గురించి శాంతియుతంగా కలిదిండి ఎస్సై గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వాటిని తొలిగించి శాంతియుతంగా ఉన్న కైకలూరు నియోజకవర్గాన్ని కాపాడాలి అని కోరడం జరిగింది. ఇలానే కొనసాగితే త్వరలో నియోజకవర్గం అంతా మరింత ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి బట్టు లీలకనకదుర్గ, నియోజకవర్గం జనసేన నాయకులు నల్లగోపుల చలపతి, కృష్ణ జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు చెన్నంశెట్టి చక్రపాణి నియోజకవర్గం జనసైనికులు మహేష్, వలవల రవితేజ చిన్నవరుపు నాగార్జున, కడిమి శివబాబు, శ్రీరామ్ సాయి, మదన్, సాయి, గంధం శీను, చిట్టూరి సురేష్, కోట నాగేంద్ర, విన్నకోట సుధాకర్ నియోజకవర్గ ప్రజలు వీరమహిళలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు తీయమంటే అరెస్ట్ చేస్తారా ? అంటూ ధ్వజమెత్తిన రెడ్డి అప్పలనాయుడు




**ఏలూరు ( జనస్వరం )** : భీమవరం టూ టౌన్ సిఐ కృష్ణ భగవాన్,ఇద్దరు ఎస్సైలు, 10 మంది కానిస్టేబుళ్లు, స్పెషల్ ఫోర్స్ తో కలిసి అక్రమంగా వ్యవహరిస్తూ ఈరోజు ఉదయాన్నే ఇంటికి వచ్చి దౌర్జన్య పూరితంగా అప్రజాస్వామికంగా, అన్యాయంగా అక్రమంగా మా జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు) గారిని అరెస్టు చేయడం జరిగింది.. ఉదయం నుంచి హైడ్రామా నడిపి ఎట్టకేలకు ఆచంటలోని పోడూరు పోలీస్ స్టేషన్లో మా అధ్యక్షుడిని నిర్బంధించిన జరిగింది.. ఆంధ్ర రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, వైయస్ జగన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రెడ్డి అప్పలనాయుడు మండిపడ్డారు.. ఏదైతే ప్రజల పక్షాన మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకుడిని కార్యకర్తలని టార్గెట్ చేసి ఎవరైతే నిరసన వ్యక్తం చేస్తున్నారో వారి మీద అక్రమ కేసులు బనాయించి, వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. జనసేన నాయకుల్ని భయపెడితే ప్రజలు కూడా భయపడతారు అనే కుట్రపూరితమైన ఆలోచనతో ఈరోజు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు గోవిందరావు గారిని అక్రమంగా ఒక బందిపోటుని అరెస్టు చేసినట్లు ఉదయం 5:30 నుండి పోలీసులు రౌడీలాగ వ్యవహరించారని మండిపడ్డారు.. పోడూరు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి ఎవరిని రానివ్వకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. ఏ ఒక్క వ్యక్తి కూడా ప్రజల పక్షాన మాట్లాడకూడదు.. ఏ ఒక్క గొంతు వినిపించకూడదు.. వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టుతో గుండా పరిపాలన సాగిస్తున్నారు.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వారి అనుచరులు, కొంతమంది శాసనసభ్యులు ఈ రకమైన ఆలోచనతోనే ఉన్నారు.. దీన్ని ఉమ్మడి జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన మా జిల్లా అధ్యక్షుడిని విడుదల చేయాలని ఆ ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.. అది కాని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడుతామని వైసీపీ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తున్నామని అన్నారు.

## జగనన్నకు చెబుదాం — చెప్పినా పరిష్కారం అవట్లేదని జనసేన నాయకుల ఆవేదన



**నూజీవీడు ( జనస్వరం )** : జగనన్న కి చెబుదాం అంటూ ప్రజలకి ముఖ్యమంత్రిగారు మీ ప్రాంతంలో సమస్యలు తన దృష్టికి తీసుకురమ్మని పిలుపునిచ్చిన సందర్భంగా నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు ముసునూరు మండల రమణక్కపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం విజ్ఞప్తి చేశారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తమ పరిధిలో ఉన్న ఇంజనీర్ గారు సంబందిత రోడ్ల నిర్మాణం కోసం ఎస్టిమేట్లు వేసి పై పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు పంపించడం జరిగిందని అన్నారు. పాశం నాగబాబు మాట్లాడుతూ ఇంకా భాధ్యత ఇక వైసిపి పార్టీ పైన, స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ గారి పైన ఉంది. ఈ మాత్రం చొరవ స్థానిక ఎమ్మెల్యేకి ఉండుంటే చింతలపూడి ఎత్తిపోతలు, మెడికల్ కాలేజ్, పారిశ్రమిక వాడ, నూజీవీడు-విజయవాడ నాలుగు వరుసల రహదారిలాంటి పెద్ద పనులు ఎప్పుడో పూర్తయ్యేవి అని అన్నారు. కనీస చొరవ చూపని వారు, తమ ప్రాంత అభివృద్ధికి, మౌళిక సదుపాయాల కల్పనకు చొరవ చూపనోళ్ళు, నోరు తెరిసి నిధులు అడిగి మంజూరు చేయించుకోనోళ్ళు ఎమ్మెల్యేలు అయిపోతున్నారు కానీ ఆయా ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబడే ఉండిపోతున్నాయని వాపోతున్నారు. ఇదే విధంగా నియోజకవర్గంలో స్థానిక జనసేన నాయకులతో కలిసి తమ సమస్యలు అధికారులకు తెలియచేయడం జరుగుతుందని తెలిపారు.

## సత్తెనపల్లిలో అంబటి మార్క్ అవినీతి బట్టబయలు చేసిన కొమ్మిశెట్టి సాంబశివరావు

సత్తెనపల్లి ( జనస్వరం ) : అంబటి రాంబాబు అవినీతికి అంతూ పొంతూ లేకుండా పోతుందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు మండిపడ్డారు. సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిత్రులారా! గత నాలుగేళ్ళుగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కూడా అయిన అంబటి రాంబాబు అవినీతికి అంతూ పొంతూ లేకుండా పోతుంది. అందిన కాడికి దోచుకుకోవడమే అజెండాగా పనిచేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా రూ.8.88 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. 2023 మార్చి 31వ తేదీన స్థానిక సత్తెనపల్లి మున్సిపాలిటి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం ఎన్.జి.టి వారి సూచనల మేరకు "స్వచ్ఛంద-స్వచ్ఛ భారత్" అనే కార్యక్రమంలో భాగంగా సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (మురుగునీటిని శుద్ధిచేసే ప్లాంట్) ఏర్పాటు చేసుకునేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు, ఆ మేరకు ఫలానా సర్వే నంబర్లలో 4 ఎకరాలను 8.88 కోట్లకు కొనుగోలు చేయనున్నట్లు కౌన్సిల్ కి సమాచారం ఇచ్చారు. దీని తర్వాత 15 రోజులకి అదే సర్వే నంబర్ లో మున్సిపల్ చైర్-పర్సన్ భర్త చల్లంచర్ల సాంబశివరావుకి, అంబటి రాంబాబుకి సన్నిహితుడు, బినామీ అయిన సోము సురేష్ అనే వ్యక్తి ద్వారా రెండు ఎకరాలు కొనిపించి అతని ద్వారా మున్సిపాలిటీ కొనే విధంగా పధకాన్ని రచించారు. తొండలు కూడా గుడ్లు పెట్టని చౌడు భూమిని ఎకరా 2 కోట్ల 22 లక్షల చొప్పున ప్రతిపాదనలు రెడీ చేశారు. కేంద్రప్రభుత్వం నుండి డబ్బులు జేబులో వేసుకోవచ్చని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ సమయం మేము అనగా 'జనసైనికులం' సదరు సర్వే నంబర్లు ఆధారంగా ఈసీలు, నకళ్ళు తీసి పరిశీలించగా గుట్టు బట్టబయలయ్యింది. సదరు సోము సురేష్ అనే వ్యక్తి సత్తెనపల్లి పట్టణంలో చల్లంచర్ల సాంబశివరావు అండదండలతో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డట్టు మా విచారణలో తెలిసింది. ప్రజలు తినీ తినకా పైసా పైసా పోగుచేసి పన్నులు కడ్తుంటే ఈ రాబందులు ఈ విధంగా ప్రజాధనాన్ని పందికొక్కుల్లాగా దోచుకుతింటున్నారు. ఎవరూ



అడిగేవాడు లేడని విచ్చలవిడితనంతో, దుర్మార్గంగా ప్రజాధనాన్ని మింగుతున్నారు. గతంలో "జగనన్న ఇళ్ళస్థలాల్లో" కూడా ఇదేవిధంగా అవినీతికి పాల్పడి రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయలను తిన్నారు. మామూలుగా ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం సదరు భూమి ఎకరా 20 నుండి 30 లక్షలు మాత్రమే ధర పలుకుతుంది. ప్రభుత్వ మార్కెట్ విలువే 40 లక్షలు ఉంది. కానీ ఎకరా 2 కోట్ల 22 లక్షలకు ప్రతిపాదనలు పంపారంటే వారి ధైర్యమేంది? ఎవ్వరూ అడిగేవారు లేరనేగా? సత్తెనపల్లి పట్టణం శివారులోనే అంత ధర లేదు. పైగా సదరు భూమికి ప్రక్కనే 5,6 ఎకరాలు అసైన్డ్ ల్యాండ్ ఉంది. రూపాయి ఖర్చు లేకుండా సదరు భూమిలో సదరు ప్లాంటుని నిర్మించుకోవచ్చు. అప్పుడు ప్రజాధనం వృధా కాదు. మంత్రి అంబటి రాంబాబు తక్షణమే ఈ విషయంపై స్పందించాలి. నిజంగా తన ప్రమేయం లేకపోతే వెంటనే సదరు అక్రమమైన, అన్యాయమైన ప్రతిపాదనలను ఉపసంహరించాలి. లేనిపక్షంలో ఈ ఉదంతంపై జనసేన పార్టీ ఉద్యమ కార్యాచరణ తీసుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల తరపున పోరాటం చేస్తుంది. ఎవ్వరూ పట్టించుకోకపోయినా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడడానికి జనసేన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఖబడ్దార్ అని సాంబశివరావు హెచ్చరించారు.

## పెత్తనం చేస్తూ మా పైనే కేసులా? : ఏపీ శివయ్య



చిత్తూరు ( జనస్వరం ) : వైసీపీ నేతలు అధికారంలో ఉండి కూడా "పేదలకి-పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం" అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారిని కించపరుస్తూ.. పల్లకీ మోసే బోయీ వలె చిత్రీకరించి ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, జనసైనికుల మనోభావాలను దెబ్బ తీసేలా ఉన్న ఆ ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు గల వారు, దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా, 16 నెలలు జైలులో ఉండి, బెయిలుపై రాజ్యాంగ విరుద్ధంగా పాలన చేస్తున్న వ్యక్తి పేద ఎలా అవుతాడని అసలైన పెత్తందారు జగన్ అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ యంత్రాంగం తమ ఆధీనంలో ఉంది కదా అని అధికార మదంతో విర్రవీగుతూ వైసీపీ నేతలు చేస్తున్న అన్యాయాన్ని, అక్రమాలను ప్రశ్నించిన జనసైనికులపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రభుత్వం అరెస్టులకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శిక్షార్హమైన, నేరారోపణలు చేస్తున్న వైసీపీ నేతలకు రానున్న కాలంలో ప్రజలే తమ ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి తగిన గుణపాఠం చెబుతారన్నారు. జాతర వంటి ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలలో, పార్టీ సభ్యులలో ఐక్యతను, పరస్పర సహకారాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాగే స్థానికంగా ఉన్న అంతర్ రాష్ట్ర రోడ్లు అధ్వానంగా ఉండడాన్ని పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టి ప్రజలకు మేలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కార్తీక్, రమేష్, సునీల్, శివ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్టోరేజ్ ట్యాంక్ పనులను వేగవంతం చేయాలి : జనసేన నాయకులు

**మదనపల్లి ( జనస్వరం )** : చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మొరవను, చెరువును జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సిగ్గు లేని వైసీపీ ప్రభుత్వం సమ్మర్ స్టోరేజ్ పనులను పూర్తి చేయలేదని తీవ్రంగా మండిపడ్డారు. హంద్రీ నివా నీటిని ఈ సమ్మర్ స్టోరేజ్ లో స్టోరేజ్ చేసి మదనపల్లి దాహార్తిని తీర్చవచ్చు కానీ ఈ చేత కానీ ప్రభుత్వం వలన మోరవ పని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి గారు అందరూ ఇకనైనా ఈ సమ్మర్ లో మొరవ పని పూర్తి చేసి, వర్షా కాలంలో నీటిని స్టోరేజ్ చేసి మదనపల్లి దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, ఐటి విభాగ



నాయకులు జగదీష్, మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, జనార్ధన్, సనావుల్లా, రెడ్డమ్మ, నాగ, నగేష్, నవాజ్, మోహన, శేఖర, వేణు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాచంవాండ్లపల్లి వాసులకు దాహం తీర్చాలని జనసేన నాయకులు శ్రీనివాస్ డిమాండ్

**రాజంపేట ( జనస్వరం )** : నియోజకవర్గ పరిధిలోని టి. సుండుపల్లి మండల పరిధిలో రాయచోటి వెళ్ళే రోడ్డు మీద రాచంవాండ్లపల్లిలో బోరింగ్ పనిచేయకపోవడంతో త్రాగడానికి కూడా నీరు లేక చాలా రకాల ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్. ఆయన అక్కడ పర్యటించి మాట్లాడుతూ అసలే వేసవికాలన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగడానికి మంచి నీరు అందించేందుకు పాలకులు, సంబంధిత శాఖ ప్రభుత్వఅధికారులు, వెంటనే దృష్టి సారించి చెడిపోయిన బోరును తక్షణ నిధులు కింద మంజూరు చేసి బోర్ మఱమ్మతులు చేసి అక్కడ నివాసులకు దాహం తీర్చాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం తరపు నుంచి తగిన నిధులు మంజూరు చేసి సింగిల్ పేస్ మోటార్ ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామ



శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీసీ లీడర్ ఐరాజు, గంగయ్య, ఈశ్వర్, రెడ్డయ్య, గంగాదేవి, లక్ష్మీదేవి, అక్కయ్య, రమణమ్మ, మహిళలు, స్థానిక నివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్ వస్తున్నాడని జనసేన నాయకుల అరెస్ట్

**పత్తికొండ ( జనస్వరం )** : పత్తికొండకు సీఎం జగన్మోహన్ రెడ్డి గారు వస్తున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ గారిని ముందస్తుగా ఉదయం 5 గంటలకే అరెస్టు చేసి పత్తికొండ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. జనసేన పార్టీ నాయకుడు రాజశేఖర్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి గారు పత్తికొండ నియోజకవర్గానికి అనేక హామీలు ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల అయినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు, కావున ఇచ్చిన హామీలు మరిచిపోయిన జగన్మోహన్ రెడ్డి గారికి గుర్తు చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చాలని శాంతియుతంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఉదయం 5 గంటలకు జనసేన పార్టీ నాయకుడు సిజి రాజశేఖర్ ఇంటి దగ్గరికి క్రైమ్ బ్రాంచ్ సిఐలు శ్రీరామ్, నాగ శేఖర్ మరియు పత్తికొండ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, 6 మంది పోలీసులు, బలవంతంగా సిజి రాజశేఖర్ ను పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతని నొక్కేయాలి అనుకోవడం ఆ ప్రజాస్వామ్యంగా తెలియజేస్తున్నానని అన్నారు. సూర్యుని అరిచేతతో ఎవరైనా ఆపగలరా, అలాగే ప్రజాస్వామ్యంలో పోరాడే మాలాంటి వ్యక్తులను ఎవరు ఆపలేరని తెలియజేశారు. ఇలాగే ఈ వైసీపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థని ముందు పెట్టుకొని మాలాంటి నాయకులు భయపడితే భయపడతారు అనుకుంటున్నారా, ఈరోజు నుంచి మా పత్తికొండ నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు గురించి పాంప్లెట్లు కొట్టించి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రతి వ్యక్తికి తెలియజేస్తామని తెలియజేశారు.



## చట్టం ఎవరికి చుట్టం కాదు.. అధికార బ్యానర్ ఉంచి జనసేన బ్యానర్ తొలగించడం దుర్మార్గం

**విజయవాడ ( జనస్వరం ) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పత్రికా ప్రకటన ద్వారా విజయవాడ మున్సిపల్ కమిషనర్ కి.. అధికార పార్టీ విజయవాడ నగర మేయర్ కి. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి తెలియజేస్తున్నాను. చట్టం ఎవరికి చుట్టం కాదు.. కాలం ఎప్పుడూ ఒకలా ఉండదు. ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి నడుచుకోవాలని మహేష్ అన్నారు.. అధికార వైఎస్ఆర్సిపి పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్లు ఉంచుతూ కావాలనే జనసేన పార్టీ నాయకులు వేసినటువంటి బ్యానర్లు కేవలం రెండు గంటల వ్యవధిలోనే అధికారులు తొలగించడం దుర్మార్గమైన చర్య ..రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కావాలనే ప్రజల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలనే ఉద్దేశంతోనే ఇష్టానుసారం బ్యానర్లు వేస్తున్నారు. దమ్ముంటే వైయస్సార్సీపి బ్యానర్లు పక్కనే జనసేన బ్యానర్లు ఉంచండి .మా బ్యానర్లు తొలగించే సమయంలో మమ్మల్ని పిలవండి అప్పుడు ఏం జరుగుతుందో చూడండి. పదేపదే మేము ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగిస్తే



ఈసారి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము. విజయవాడ మున్సిపల్ కమిషనర్ కి ఒకటే విన్నవించుకుంటున్నాం విజయవాడ నగరంలో వైసీపీ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించాలి. ఎటువంటి సంఘటనలు జరిగిన దానికి మీరే బాధ్యత వహించాలి.. మా సహనాన్ని ఓర్పుని పరీక్షించాలని చూస్తే ఊరికినేది లేదు. మీరు మా బ్యానర్లు తొలగిస్తే మళ్లీ మళ్లీ ఏర్పాటు చేస్తాం.. రాష్ట్ర ప్రజలకు మీరు చేసిన అక్రమాలను తెలుసుకునే విధంగా ప్రజలకు అవగాహన తెలుపుతామన్నారు.

## ఇంటింటా జనసేన కు విశేష స్పందన : జయరాం రెడ్డి

**అనంతపురం ( జనస్వరం ) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా జనసేన కార్యక్రమం. అనంతపురం నియోజకవర్గంలో.... భాగ్యనగర్, బిందువుల కాలనీ నందు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా



అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, అనంతపురం జిల్లా ఈగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, భవాని నగర్ మంజునాథ్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, వరప్రసాద్, కళ్యాణ్, కర్ణ , ప్రసన్న నాయక్ , రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర నాశనానికి నాలుగేళ్లు అంటూ గుంటూరులో పోస్టర్ల ఆవిష్కరణ

గుంటూరు ( జనస్వరం ) : ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎవరూ ఊహించనంత అరాచక పాలనతో నవ్యాంధ్రప్రదేశ్ ని సర్వనాశనం చేశారని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నేటితో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద నవ్యాంధ్ర నాశనానికి నాలుగేళ్లు గోడప్రతులను జనసైనికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఒక నియంత పాలనలో రాష్ట్రం నలభై ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ఎన్నికలకు ముందు వైసీపీ నేతలు చెప్పిన మాయమాటల వెనుక ఇంత అరాచకత్వం ఉంటుందని ప్రజలు ఊహించలేకపోయారన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణం వైసీపీ నేతల అసలు రూపాలు బయటికి వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావేదికను కూల్చటంతో మొదలైన వైసీపీ దాష్టీకాలు భూ కబ్జాలతో, దందాలతో, హత్యాలతో, అత్యాచారాలతో కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. మద్యాన్ని నిషేధించకపోగా సొంత నకిలీ మద్యాన్ని పేద ప్రజలతో తాగిస్తూ వారిని జీవచ్ఛవాలుగా మారుస్తున్నారని దుయ్యబట్టారు. మద్యంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఎన్నికలకు ముందు మొసలి కన్నీరు కార్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు కొన్ని కోట్ల కుటుంబాలలో కన్నీళ్ల విషాదాన్ని నింపుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అసమర్థ పాలనలో కార్మికులు, రోజువారీ కూలీల, ఉద్యోగుల, నిరుద్యోగుల, వ్యాపారుల జీవితాలు నరకకూపంగా మారాయని విమర్శించారు. మరోవైపు పెంచిన చార్జీలు, ఇష్టానుసారంగా వేసిన పన్నులు పేద ప్రజల వెన్ను విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు కూడా కొత్తది నిర్మించలేదు. ప్రజలకు క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాలు అందించటంలేదు. మరి సంక్షేమం పేరుతో చేస్తున్న లక్షల కోట్ల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. ప్రజలు ఓటు వేసేముందు ఎలాంటి వ్యక్తులకు వేస్తున్నాం అని ఒక్కక్షణం ఆలోచించాలని కోరారు. సమాజం పట్ల బాధ్యత, ప్రేమ, దేశం పట్ల అచంచల భక్తి ఉన్న పవన్ కళ్యాణ్ లాంటి వారిని అసెంబ్లీకి పంపించాలని ప్రజల్ని కోరారు. వైసీపీ అరాచకత్వంతో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలంటే పవన్ కళ్యాణ్



నాయకత్వం రాష్ట్రానికి అవసరమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, నగర కమిటీ నాయకులు బండారు రవీంద్ర, మహమ్మద్ బాషా, బందెల నవీన్, రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్, నండూరి స్వామి, వడ్డె సుబ్బారావు, పీ రమేష్, దాసరి రాము, మహేష్, కుమార స్వామి, ఇల్లా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం

**కాకినాడ రూరల్ ( జనస్వరం ) :** కరప మండలం ఉప్పలంక గ్రామం లో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు సంగాడి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి పాదయాత్ర చేస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ PAC సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీగారు.. ఈ గ్రామం లో పర్యటన చేస్తున్న నానాజీగారికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు గాని ఇళ్ల స్థలాలు చూపించ లేదని, మత్స్యకార గ్రామం అయినప్పటికీ చాలా మందికి సబ్సిడీ లోన్లు లేవు, వలలు, డిజిల్, బోట్లు, ఇంజన్లు ఇవ్వలేదని అన్నారు. స్మశాన వాటిక లేదని, ప్రజలు పంచాయతీ అధికారులకి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, తదేకం ఫౌండేషన్ వారు ఏర్పాటు చేయడానికి ముందుకు



వచ్చిన వైసీపీ నాయకులు అడ్డుపెట్టేరని, EDC భవనం చుట్టూ తుప్పలు పెరిగిపోయి ఉపయోగం లేకుండా ఉందని అన్నారు. పారిశుధ్య సమస్యలు అధికంగా ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని, నీరు నిండిపోతున్నా పంచాయతీ వాళ్లు పట్టించుకోవడం లేదని, పందుల బెడదా ఎక్కువగా ఉందని అన్నారు. గ్రామం లో రేవు ఉంది కానీ తెప్పలు వెళ్లే దారిలో రెండువైపులా చెట్లు పెరిగి పోయి దారి మూసుకుపోయిందని, కమ్యూనిటీ హాల్ కి వెళ్లే దారి చాలా దారుణంగా ఉందని, రోడ్లు సరిగా లేవని అన్నారు. వీధి లైట్లు, చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని, వివాహాలు చేసుకోవడానికి ఫంక్షన్ హాల్ లేదని పిల్లలు ఆడుకోవడానికి పార్క్, విద్యార్థులకి గ్రంథాలయం లేదన్నారు. అంగన్వాడీ బిల్డింగ్ లో వర్షం వచ్చినప్పుడు పిల్లలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు నానాజీగారికి విన్నవించారు. ఈ సమస్యలపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళతమని, వారు చేయని పక్షంలో జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు పూర్తి చేద్దామని గ్రామస్తులకి తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక జనసేన నాయకులు, రాష్ట్ర, జిల్లా స్థాయి, మరియు కరప మండల నాయకులు, కాకినాడ రూరల్ మండల నాయకులు, అర్బన్ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## 72వ రోజు చేరిన మై ఫోర్స్ మహేష్ చేపట్టిన జనం కోసమే జనసేన పాదయాత్ర

**మదనపల్లి ( జనస్వరం ) :** మై ఫోర్స్ మహేష్ గారు గత ఏడు రోజులుగా బికేపల్లి నందు ఇంటి ఇంటికి పాదయాత్రగా వెళ్లి వాళ్ళ సమస్యలు వాళ్ల బాగోగులు తెలుసుకుంటున్నారు ఈ క్రమంలో బికేపల్లి ప్రజలు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు చరండి రోడ్డు సదుపాయాలు గత 15 సంవత్సరాలుగా ఏ పాలకపక్షం బికేపల్లి పైన దయ చూపలేదని చెప్పారు.....2004 లో ఏర్పడ్డ ఈ కాలనీకి ఇప్పటిదాకా తాగునీరు రోడ్డు చరండి లేకపోవడం బాధాకరం ప్రభుత్వమే ఇస్తున్న ఇండ్లకు కూడా మౌలిక సదుపాయాలు లేకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు ఈ సమస్యపై మై ఫోర్స్ మహేష్ గారు కలెక్టర్ మరియు ప్రభుత్వ యంత్రాంగాన్ని దృష్టికి తీసుకెళ్లి దానిపైన పోరాటాలకు సిద్ధం కావాలని పోరాడడానికి నా వంతుగా నేను వెనకాడనని ఎలాంటి నిరసనలకైనా ప్రజల ముందుండి మౌలిక సదుపాయాలను సాధించుకుంటామని తెలియజేశారు



## నకిలీ ఎఫ్ ఐ ఆర్ తో ఏం చేద్దాం అనుకుంటున్నారు ? : Dr యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు** ( జనస్వరం ) : వెదురు కుప్పం మండల కేంద్రంలో జనసేన ఇంచార్జి Dr యుగంధర్ పొన్న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా Dr యుగంధర్ పొన్న మాట్లాడుతూ నకిలీ ఎఫ్ ఐ ఆర్ తో ఏం చేద్దాం అనుకుంటున్నారు? సమాజానికి ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారు? ఈ ఎఫ్ ఐ ఆర్ వల్ల బాధిత కుటుంబానికి ఏమైనా మేలు జరిగిందా? నకిలీ ఎఫ్ ఐ ఆర్ తో ఏమి సాధించాలి అనుకుంటున్నారు? ఎఫ్ ఐ ఆర్ వెనుక ఉన్న ఉపముఖ్యమంత్రి ఉద్దేశం ఏమిటి? నియోజకవర్గ ప్రజలకు ఉప ముఖ్యమంత్రి సందేశం ఏమిటి? అంటూ ధ్వజమెత్తారు. ఆరంభము నుండి అరాచకత్వ ధోరణితోనే సామాన్య ప్రజలపై కేసులు పెడుతున్నారు, పత్రిక ప్రతినిధులపై కేసులు పెడుతున్నారు, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెడుతున్నారు, ఇన్ని చేసినా కూడా నియోజకవర్గం ఏమైనా అభివృద్ధి చెందిందా? వెదురుకుప్పం మండలంలో డిగ్రీ కళాశాల నిర్మించారా? ఐటీఐ భవనం పూర్తి చేయించారా? ఫైర్ ఇంజిన్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయిందా?పచ్చికాపల్లం లో వారపు సంత నిర్మాణం జరిగిందా? మొరవలో వారపు సంత నిర్మించారా? దేవళం పేటలో వరపు సంత నిర్మించారా? పచ్చికాపల్లం నుండి దేవలంపేట మీదుగా కొత్తపల్లి మెట్ట వరకు డబల్ రోడ్డు వేసారా? వెదురు కుప్పం మండలంలోని 25 గ్రామపంచాయతీలోని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించారా? అంటూ ధ్వజమెత్తారు. ఏ దేవునికి ప్రీతి ఈ కేసులు? ఎవరిని ఉద్ధరించడానికి ఈ కేసులు? నీ కూతురు ఎమ్మెల్యే చేయటానికి కేసులు పెడుతున్నారా? జనసేన అంటే భయమా? అని ప్రశ్నల మీద ప్రశ్నలు వేసి, ఉప ముఖ్యమంత్రి మీద నిప్పులు చెరిగారు.ఇది ముమ్మాటికి నిరంకుషత్వమే అని,ఇది ముమ్మాటికీ అరాచకత్వమే అని, అందుకే ఉప ముఖ్యమంత్రి కి సవాల్ విసురుతున్నా, నా బంధువులు అవినీతి చేశారు అని తెలిసిన వెంటనే వారిని దూరం పెట్టాను అని చెప్పే ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి తన బంధువులు ఎవరో, వాళ్ల పేరిట క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఎందుకు వారి మీద కేసు నమోదు చేయటం లేదు? బంధుప్రీతా?? లేదా మీ అవినీతిని బట్ట బయలు చేస్తారని భయమా? దమ్ముంటే ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి తన బంధువుల పై కేసు నమోదు చేయాలని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఒకవేళ వారిమీద కేసులు నమోదు చేస్తే, అప్పుడు ఉప ముఖ్యమంత్రి నిజాయితీపరులు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా ప్రతినిధులపై నమోదు చేసిన కేసును ఉపసంహ రించుకోవాలని, నకిలీ ఎఫ్ ఐ ఆర్ సృష్టించిన ఎస్ఐ, సీఐలను తక్షణమే సస్పెండ్ చేయాలి. ఎంక్వయిరీ తరువాత వారిని విధులనుండి డిస్మిస్ చేయాలని, జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం తరపున డిమాండ్ చేస్తున్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం మండలం అధ్యక్షులు పురుషోత్తం, మండల బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శులు వెంకటేష్, రాఘవ, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, మండల యువజన అధ్యక్షులు సతీష్, మండల ప్రధాన కార్యదర్శి ముని, మధు, కార్వేటి నగర్ మండల అధ్యక్షులు శోభన్ బాబు, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్వేటి నగర్ మండల ఉపాధ్యక్షులు విజయ్, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ అన్నామలై, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి సోము, హరీష్, కార్వేటి నగరం టౌన్ కమిటీ కార్యదర్శి మీనా, గంగాధర్ నెల్లూరు మండలం ఉపాధ్యక్షులు వెంకటాద్రి, పాలసముద్రం మండల అధ్యక్షుడు లతీష్ కుమార్, కార్వేటి నగరం మండలం కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

## జనసేన పోరాటంతో బహుదనది పైన వంతెన నిర్మాణం



**ఇచ్ఛాపురం ( జనస్వరం )** : బహుదనది పైన వంతెన నిర్మించడం కోసం SE జాన్ సుధాకర్, EEp. సత్యనారాయణ DES. రామి నాయుడు రావడంతో జనసేన ఇచ్ఛాపురం ఇంచార్జి దాసరి రాజు వాళ్ళని కలిశారు. అక్కడ వంతెన కోసం సోయిల్ చెక్ చేసి యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక వంతెన నిర్మించి 2 వీలర్స్, 3 వీలర్స్ వెహికిల్ వెళ్ళడానికి వీలుగా నిర్మిస్తామని తెలిపారు. జులై మొదటివారం నుండి అనుమతి ఇస్తాం అని చెప్పడం జరిగింది. పూర్తి వంతెన నిర్మించడం కోసం ప్రభుత్యానికి నివేదిక ఇవ్వడం జరుగుతుంది. మొదటినుండి జనసేన వంతెన కోసం చాలా ప్రయత్నం చేసింది. ఇది జనసేన విజయంగా భావిస్తున్నామని అన్నారు. ఇలానే ప్రజల తరపున సమస్యల కోసం పోరాటం చేస్తామని అన్నారు. ఆ రోజు వంతెన కూలిన రోజు నుండి ఈ రోజు వరకు అలుపెరుగని పోరాటం జనసేన పార్టీ చేసిందన్నారు. పూర్తి వంతెన కోసం కూడా యుద్ధప్రాతిపదికన పనులు జరగాలి అని కోరారు.

## గాలి, వర్షం భీభత్సంతో ఇళ్ళు కూలిపోయిన కుటుంబాలను పరామర్శించిన జనసేన నాయకులు



**రాజంపేట ( జనస్వరం )** : టి. సుండుపల్లి మండల పరిధిలో రాయచోటికి వెళ్ళే రోడ్డు మీద ఉన్న గుల్లవాండ్లపల్లి కాలనీలో పర్యటించిన జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రకృతి రిత్యా విపరీతంగా వీచిన గాలి వానలో సుమారు 10 గృహాలకు పైగా స్లాపుతో సహా గాలి తాకిడికి పూర్తి స్థాయిలో నష్టపోయిన భాదితులకు ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి సహాయం చేయాలని కోరారు. అక్కడ నివాసితులకు యుద్ధప్రాతిపదికన బాధిత గృహల వారికి ప్రభుత్వ అధికారులు తక్షణ నిధులు కింద మంజూరు చేసి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా తేలికపాటి వర్షం వస్తే మనుషులు అక్కడ ఉండలేని పరిస్థితి అసలే వేసవికాలం తీవ్రంగా కాసే మండుటెండలో వారు ఆ గృహల్లో ఉండలేక చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారు. కావున త్వరతీగతిన అక్కడి భాదితులకు పాలకులు, ప్రభుత్వం తరపు నుంచి సంబంధిత శాఖ అధికారులు రాజకీయాలకు అతీతంగా వారిని పెద్దమనుసుతోటి ఆదుకోవాలని జనసేనపార్టీ తరపున రామ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నా, రెడ్డిరాణి,మదన్ కుమార్, పద్మనాభం, హరిప్రసాద్, జనసైనికులు, యువకులు, మహిళలు, స్థానికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలని జనసేన నాయకుల వినతిపత్రం



**నెల్లూరు ( జనస్వరం )** : కలువాయి మండలంలోని వెంకటరామరాజుపేట గ్రామంలో మూడు చేతి పంపులు పనిచేయక త్రాగునీరు సమస్యతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై కలువాయి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పెరంకొండ మనోహర్ గారి ఆధ్వర్యంలో విస్తరణ అధికారి(పంచాయితీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి) డి.నారాయణ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యపై వారు స్పందించి చేతి పంపులు సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు పువ్వాడి నరేష్ ,ప్రవళిక, సుసర్ల శ్రీహరి, భువన్ కుమార్ పాల్గొన్నారు.

## మృతి చెందిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



**విశాఖపట్నం ( జనస్వరం )** : ఇటీవలి విశాఖ తూర్పు నియోజకవర్గం 21వ వార్డుకు చెందిన కోన కామేష్ అనే జనసైనికుడు కిడ్నీ ప్రాబ్లం వలన చనిపోవడం జరిగింది.. ఉత్తరాంధ్ర పార్టీ కార్యాలయంలో యడ్లపల్లి కళా, కీర్తిశేషులు కోన కామేష్ గారు భార్యకు పార్టీ తరుపున నిలబడాలనే ఉద్దేశంతో రూ 30000 ప్రస్తుతం ఖర్చుల కోసం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జనసైనికుడు కోన కామేష్ గారి పాపకి సంవత్సరం పాటు ప్రతినెల 5000/- రూపాయలు డిపాజిట్ చేస్తామని యడ్లపల్లి కళ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రఘు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జనసైనికుడు క్రాంతి కుటుంబానికి అండగా జనసేన

**పోలవరం ( జనస్వరం )** : జీలుగుమిల్లి మండలం, బర్రింకలపాడు గ్రామంలో గత 3రోజుల క్రితం వచ్చిన తుఫాన్ కారణంగా జనసైనికుడు క్రాంతి మరియు సీత దంపతులు నివాసం ఉండే పాక కూలి ధ్వంసం అయ్యింది. విషయం తెలుసుకున్న పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి చిర్రి బాలరాజు స్పందించి, కార్యకర్తలు జనసైనికులతో కలిసి వారిని పరామర్శించారు. వారి కుటుంబానికి జరిగిన ఆర్థిక నష్టానికి తమ వంతు ఆర్థిక సహాయంగా చిర్రి బాలరాజు 5,500/- రూపాయలు అందజేశారు. జనసేన తమ కుటుంబానికి తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంపండు, పూనెం రఘు, కాకా లక్ష్మణరావు, కోర్స ముత్యాలరావు, పండు రాము మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## అనంతపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

అనంతపురం ( జనస్వరం ) : అనంతపురం క్లాక్ టవర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని... వైసీపీ ప్రభుత్వం నిర్మించినట్లుగా ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డి గారు గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి అన్నారు. అనంతపురం నగరంలో నిర్మించిన క్లాక్ టవర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి మరియు రోడ్డు నిర్మాణ క్రమంలో తన వ్యక్తిగత స్వార్థ రాజకీయం ప్రయోజనాల కోసం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి గారి ప్రమేయంతో అలైన్మెంట్ మార్చడం వలన నగరంలో నేషనల్ హైవే రోడ్డు అంతా వంకర టింకరగా, అస్తవ్యస్తంగా తయారైంది. నగర ప్రజలు, వాహనదారులు అందరూ ట్రాఫిక్ సమస్య వలన నానా ఇబ్బందులు పడుతున్నారు. వైసిపి ప్రభుత్వం మరియు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రాం రెడ్డి గారి అసమర్థత వలన క్లాక్ టవర్ నుంచి కోర్టు రోడ్డు వైపుకు వచ్చే సర్వీస్ రోడ్డు సక్రమంగా వేయనందున... క్లాక్ టవర్ దగ్గర ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అనంతపురం ఎంపీ గారి ప్రాముఖ్యతను తగ్గించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఫ్లై



ఓవర్ బ్రిడ్జికి అనుసంధానంగా తక్షణమే కోర్టు రోడ్డుకు వచ్చే సర్వీస్ రోడ్డుని పూర్తిస్థాయిలో నిర్మించి ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపకపోతే నగర ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమాన్ని లేవదీస్తామని హెచ్చరిస్తున్నాం.

## రోడ్లు వేయాలని కలెక్టర్ కు వినతి పత్రం

శ్రీకాకుళం ( జనస్వరం ) : బూర్జ పంచాయతీ, మజ్జివలస గ్రామ ప్రధాన రహదారి మట్టి రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నది. దీనిపై పలుమార్లు తారు రోడ్డు సెంక్షన్ చేయమని అధికారులకు వినతిపత్రం అందదేసిన జనసేన నాయకులు. ఇప్పటి వరకు ఎటువంటి పనులు మొదలు పెట్టడం లేదని వారు వాపోతున్నారు. అలాగే మజ్జివలస నుండి కొండయి పాడు వరకు ఆరు కిలోమీటర్లు, బూర్జ నుంచి తుంబాయి పాడు వరకు మూడు కిలోమీటర్ల రోడ్డు వేయమని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారికి అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బూర్జ పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ పరశురాం, రాప బుద్ధ జనసేన పార్టీ మండల నాయకులు,బూర్జసర్పంచ్‌బొంజుబాబు,అప్పన్న గారుఅర్జీలుకలెక్టర్‌గారికిసమర్పించారు.



## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కించపరిచే ఫ్లెక్సీలను తొలగించాలి

**బనగానపల్లి ( జనస్వరం )** : జన సైనికులను రెచ్చగొట్టేందుకు వైసిపి పార్టీకి చెందిన వ్యక్తులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కించపరిచేలా బనగానపల్లె పట్టణంలో R&B ఆఫీస్, గవర్నమెంట్ హై స్కూలు, అవుకు మెట్ట దగ్గర ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వాటిని వెంటనే తొలగించాలని బనగానపల్లె జనసేన పార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో అజిత్ రెడ్డి, షేక్షావలి, శేఖర్, రాజు, శంకర్ జనసైనికులు పోలీస్ శాఖ మరియు EORD వారికి తెలియజేయడం జరిగింది. విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతలు భంగం కలిగేలా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను పంచాయతీ అధికారులతో వెంటనే తొలగించాలని లేని పక్షంలో పార్టీ తరపున పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. కావున శాంతియుతంగా సమస్యను పరిష్కరించే విధంగా ఫ్లెక్సీలను తొలగించే విధంగా చేయాలని కోరడం



జరిగింది. ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించి ఇంతకు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజీ, రాఘవేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చి మానవత్వాన్ని చాటిన గుడివాడ జనసైనికులు

**గుడివాడ ( జనస్వరం )** : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ బస్టాండ్ సెంటర్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ప్రజల దాహార్తి తీర్చిన గుడివాడ పట్టణ జన సైనికులు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(Rk) మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా



సీతమ్మ గారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో ఎండ తాకిడికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడటంతో ఉచిత చల్లని మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసినారు అదేవిధంగా గుడివాడ పట్టణంలో అనేక సేవా సంస్థలు వారి ట్రస్ట్ పేరు మీద వాడవాడలా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చవలసిందిగా కోరుతున్నయమని అదేవిధంగా గుడివాడ పట్టణ పోలీస్ వారు వారి డ్యూటీనే కాకుండా ఎండ తీవ్రత వల్ల ప్రజల ఇబ్బంది గ్రహించి పలుచట్ల మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందుకు మా జనసేన పార్టీ తరపున పోలీసు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ, శివ, చరణ్, గళ్ళ శ్రీనివాసరావు, మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# జనంకోసం జనసేన 531వ రోజు

జగ్గంపేట ( జనస్వరం ) : జనంకోసం జనసేన 531వ రోజులో భాగంగా జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 800 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 84460 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జగ్గంపేట మండల బిసి సెల్ అధ్యక్షులు రేచిపూడి వీరబాబు, జగ్గంపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు లంకపల్లి భవాని, జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు తోలాటి ఆదినారాయణ, గోకవరం మండల ప్రధాన కార్యదర్శి కొమరపు శివ, మల్లవరం నుండి గ్రామ అధ్యక్షులు గంటా వీరబాబు(జివి నాయుడు), గ్రామ ఉపాధ్యక్షులు గొళ్ళ విజయ్, గ్రామ ఉపాధ్యక్షులు కర్రి బుజ్జి, గ్రామ ప్రధాన కార్యదర్శి యలంశెట్టి వేణు, గ్రామ సంయుక్త కార్యదర్శి బొండల ఆంజనేయులు, పల్లెల ప్రసాద్(చిరు), వట్టికూటి జనార్ధన్, చింతపల్లి మౌళి, గుమ్మాల సురేష్, ఇంజరపు సాయి, కర్రి ఆనంద్, సిగిరెడ్డి వీరబాబు, బోయిన ప్రసాద్, జగ్గంపేట నుండి లంకపల్లి అజయ్(బన్ను), గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లపుశెట్టి నాని, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ లకు మరియు కృతజ్ఞతలు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా రామకృష్ణాపురం గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన దేగల విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు, సలిగోలు కళ్యాణ్ కుటుంబ సభ్యులకు, మల్లవరం గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన యలంశెట్టి వేణు కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తా: భవానీ రవికుమార్

**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం అర్బన్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ లో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా మరియు జనసేన పార్టీ ప్రభుత్వంలోకి వస్తే వాటి ప్రయోజనాలను, అభివృద్ధి పనులు అనంతపురం ప్రజలకు తెలియజేస్తూ, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను అలాగే పార్టీ ప్రారంభం నుంచి నేటి వరకు జనసేన పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పెద్దల సహకారం, ఆలోచనలతో వారి సూచనల మేరకు అతి త్వరలో ఒక ప్రణాళిక బద్ధంగా చేపట్టబోయే కార్యాచరణను ప్రజలకు అనుగుణంగా ప్రకటిస్తామని భవానీ రవికుమార్ తెలిపారు.

